మన సమగ్ర **ప్రజావాణి** తెలుగు డైలీ

RNI NO:TGTEL/25/A5443

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | శనివారం | 18.04.2026 | సంపుటి : 01 | సంచిక : 102 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | SATURDAY | 18.04.2026 | Volume : 01 | Issue : 102 | Pages : 12 | Cost : 2/- |







# మనస్సాక్షిగా మహిళా బిల్లుకు మద్దతు ఇవ్వండి

● మహిళా శక్తిని గౌరవించడానికి ఇదో పెద్ద అవకాశం ● మహిళలను గౌరవించేందుకు సమిష్టిగా కృషి చేద్దాం ● ఎంపింలకు ప్రధాని మోడీ పిలుపు



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 17 :** పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతివ్వాలని ఎంపీలకు ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. పార్లమెంట్ సభ్యులంతా తమ మనస్సాక్షికి అనుగుణంగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. దేశంలోని మహిళా శక్తిని గౌరవించడానికి ఇదో గొప్ప అవకాశమని ఆయన కొనియాడారు. మహిళలకు తగిన హక్కులను కల్పించడంలో అందరం సమష్టిగా చరిత్ర సృష్టించాలన్నారు. ఏకాభిప్రాయంతో ఈ సవరణను ఆమోదించాలని, దేశ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని ఎక్స్ వేదికగా ప్రధాని కోరారు. 'నేను ఎంపీలందరినీ కోరేది ఒక్కటే.. మీ ఇంట్లోని తల్లిని, సోదరిని, కుమార్తెను, భార్యను గుర్తుంచుకుని.. మీ మనస్సాక్షి చెప్పిందే వినండి.

మిగతా2లో...

# 2023లోనే ఆమోదించిన బిల్లును అమలు చేయండి

- లేదా కొత్తగా మహిళా బిల్లును తీసుకుని రండి
- ప్రస్తుత బిల్లు మహిళా సాధికరత కోసం పెట్టింది కాదు
- ఆ ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం
- బీసీ, దళితులు, మైనార్టీలు, మహిళల పట్ల క్రూర చర్య
- చర్చలో మోడీ ఓ మెజీషియన్ అంటూ రాహుల్ తీవ్రంగా విమర్శలు
- రాహుల్ తీరుపై మండిపడ్డ స్పీకర్ బిర్లా..కేంద్రమంత్రులు



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 17 :** ఇప్పటికే 2023లోనే మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిందని, దానినే అమలు చేయాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ప్రస్తుతం ప్రతిపాదించిన బిల్లు మహిళల సాధికారత కోసం పెట్టింది కాదని విమర్శించారు. ఈ బిల్లు ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. అంతగా కావాలంటే పాత మహిళా రిజర్వేషన్ల బిల్లును రద్దు చేసి.. ఇప్పుడు కొత్తగా మళ్లీ తీసుకురావాలని కేంద్రానికి సూచించారు. లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట

మిగతా2లో...

# రేవంత్‌ది అసదుద్దీన్ ఓవైసీ ఫార్మాలా...

- ఉత్తరాది, దక్షిణది పేరుతో విషం చిమ్ముతున్నారు
- కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి




# సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించిన ఆర్టిజన్లు

- విద్యుత్ శాఖ ఆర్టిజన్ల జేఏసీ చైర్మన్ సతీష్ రెడ్డి
- సింఎండితో చర్చలకు ఆదేశించిన డిప్యూటీ సీఎం



**హైదరాబాద్,ఏప్రిల్ 17 :** ట్రాన్స్కో సీఎం డి తో మా సమస్యల పై చర్చించేందుకు డిప్యూటీ సీఎం ఆదేశించిన నేపథ్యంలో వెంటనే సమ్మె విరమించాలని నిర్ణయించినట్టు ఆర్టిజన్ల జేఏసీ చైర్మన్ సతీష్ రెడ్డి ప్రకటించారు. శుక్రవారం ఉదయం హైదరాబాదులోని ప్రజా భవన్ లో ఆర్టిజన్ల జేఏసీ నాయకులు డిప్యూటీ సీఎంతో సమావేశమయ్యారు. తమ సమస్యల పట్ల సాను కూలంగా స్పందించి ఉన్నతాధికారులతో చర్చలకు అనుమతించిన డిప్యూటీ సీఎంకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు ఆర్టిజన్ల జేఏసీ కన్వీనర్ సాయిలు ప్రకటించారు.

మిగతా2లో...

# తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

- లోయలో పడ్డ వ్యాన్: పదిమంది దుర్మరణం




# ప్రపంచానికి ఇరాన్ శుభవార్త

- హోర్మూజ్ జలసంధి తెరిచి ఉంటుందని ప్రకటన
- ఇరాన్ ప్రకటనతో భారీగా తగ్గిన ఆయిల్ ధరలు



**టెహ్రాన్,ఏప్రిల్ 17 :** ప్రపంచా నికి ఇరాన్ శుభవార్త అందించింది. ర్మూజ్ జలసంధిని తెరిచి ఉంచినట్లు ప్రకటిం చింది. ఇజ్రాయిల్, లెబనాన్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగినందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. ఇరాన్ ప్రకటనతో ప్రపంచవ్యాప్తంగా క్రూడాయిల్ ధరలు అమాంతంగా పడిపోయాయి.

మిగతా2లో...

# తేజస్వీ వ్యాఖ్యలను తొలగించేలా చేయండి

- కిషన్ రెడ్డిని కోరిన మంత్రి పొన్నం
- లోక్‌సభలో మాట్లాడిన వ్యాఖ్యలపై చర్యలు తీసుకోలేం
- మంత్రి పొన్నం లేఖపై డిజిపి శివధర్ రెడ్డి స్పష్టీకరణ




# సిగాచీ బాధితులను నట్టేట ముంచారు

● కోటి పరిహారం హామీ ఇచ్చి మరచిన సింఎం ● మరోమారు మండిపడ్డ హరీష్ రావు

**హైదరాబాద్,ఏప్రిల్ 17 :** సిగాచి ప్రమాద బాధితులకు ఇచ్చిన హామీని కూడా నిలుపుకోలేక తన అసమర్థతను సీఎం రేవంత్ రెడ్డి మరోసారి చాటుకున్నారని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమర్శించారు. నాడు కోటి రూపాయల సాయం అంటూ సిగాచి బాధితులను నమ్మబలికి అందులో సగం కూడా వారికి చేర్చని రేవంత్ రెడ్డి నయవంచనలో తనను మించినవారు లేరని నిరూపించు కున్నారని అన్నారు.

మిగతా2లో...

## సౌత్ జోన్‌లో రోడ్డు భద్రతకు పెద్దపీట...

- బ్లాక్‌స్పాట్లపై సంయుక్త పరిశీలన



వివరాలు 2లో




# వీగిన మహిళా రిజర్వేషన్ బిల్లు

- 131వ రాజ్యాంగ సవరణ బిల్లుకు దక్కని ఆమోదం
- అనుకూలంగా 278..వ్యతిరేకంగా 211 ఓట్లు
- రాజ్యాంగ సవరణకు అవసరమైన మద్దతు కరవు
- ఐక్యతను చాటుకున్న విపక్ష ఇండి కూటమి
- ప్రధాని మోడీ పిలుపు నిష్ఫలం

# 30లక్షలకు పైగా ధాన్యం సేకరణ చేపట్టండి

కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్ వినతి



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 17 :** 2025-26 వానాకాలం, యాసంగి సీజన్లకు సంబంధించి 30 లక్షల మెట్రిక్ టన్నుల పార్ బాయిల్డ్ ధ్యానం సేకరించాలని కేంద్రమంత్రికి సిఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ విజ్ఞప్తి చేశారు. అలాగే యాసంగి పంట 90 లక్షల మెట్రిక్ టన్నులు వస్తుందని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్ వివరిం చారు. ఈ ధాన్యం మొత్తం కొనుగోలు చేసి తెలంగాణ రైతాంగానికి అండగా నిలవాలని కోరారు. కేంద్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి

మిగతా2లో...

## మనసాక్షిగా మహిళా బిల్లుకు మద్దతు ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)

దేశ మహిళలకు సాధికారత కల్పించడం అనేది ఒక గొప్ప అవకాశం. వారికి కొత్త అవకాశాలను దూరం చేయకండి. ఈ సవరణ ఏకాభిప్రాయంతో ఆమోదం పొందితే.. దేశంలో మహిళా శక్తి మరింత బలోపేతమవుతుంది. ఫలితంగా.. దేశ ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. రండి.. ఈ రోజు మనమందరం కలిసి చరిత్ర సృష్టిద్దాం' అని మోదీ పిలుపునిచ్చారు. మహిళలకు వారి హక్కులు ఇచ్చేందుకు సమయం ఆసన్నమైందని అంతకముందు జరిగిన చర్చ సందర్భంగా మోదీ ప్రసంగించారు. నారీ శక్తి వందన్ అధినియమ్‌కు చేసిన సవరణలపై పార్లమెంటులో సవివరమైన, సుదీర్ఘ రీతిలో చర్చ జరుగుతోందన్నారు. ఇప్పటివరకు జరిగిన చర్చలో సదరు బిల్లుపై ఉన్న అపోహలను తొలగించామని, సభ్యుల సందేహాలన్నింటినీ నివృతి చేశామని ఆయన తెలిపారు. ఇది చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్య అని, దశాబ్దాలుగా మహిళా రిజర్వేషన్‌ను రాజకీయం చేశారని, నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో మహిళలకు సరైన ప్రాతినిధ్యం కల్పించాల్సిన సమయం ఆసన్నమైందని స్పష్టం చేశారు. ఈ బిల్లు లోక్‌సభలో ఓటింగ్‌కు రానున్న నేపథ్యంలో ఎంపీలంతా సంపూర్ణ మద్దతు ప్రకటించాలని అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు మోదీ. సభ్యులు సున్నితంగా వ్యవహరించాలని, 'నారీ శక్తి' మనోభావాలను దెబ్బతీయవద్దని కోరారు. నారీ శక్తి వందన్ అధినియమ్‌కు సవరణలు చేసే విషయంపై పార్లమెంట్‌లోచర్చ జరుగుతోంది. నిన్నరాత్రి ఒంటిగంట వరకు చర్చ నడిచింది. బిల్లుల విషయంలో ఉన్న అపోహలను తొలగించేలా ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. నాలుగు దశాబ్దాలుగా మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఎన్నో రాజకీయాలు జరిగాయి. దేశ జనాభాలో సగ భాగంగా ఉన్నవారు తమ హక్కులను పొందడానికి సమయం ఆసన్నమైంది. స్వాతంత్ర్యం వచ్చిన ఇన్ని సంవత్సరాల తర్వాత కూడా నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో వారికి ప్రాతినిధ్యం లేకపోవడం సరికాదు. అన్ని రాజకీయ పార్టీలకు నా విన్నపం ఒక్కటే. పూర్తి పరిశీలన తర్వాత మహిళా రిజర్వేషన్‌కు అనుకూలంగా నిర్ణయం తీసుకొని ఓటు వేయండి' అని ప్రధాని కోరారు. మహిళా శక్తికి సేవచేయడానికి, వారిని గౌరవించేందుకు ఇదొక అద్భుత అవకాశం. మహిళలకు కొత్త అవకాశాలను దూరం చేయొద్దు. చరిత్ర సృష్టించేందుకు ఈ రోజు మనమంతా ఏకమవుదాం' అని 'ఎక్స్'లో పిలుపునిచ్చారు.

## 2023లోనే ఆమోదించిన బిల్లును అమలు చేయండి

(మొదటి పేజీ తరువాయి)

సవరణ బిల్లులపై లోక్‌సభలో చర్చ సందర్భంగా రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. మహిళా బిల్లు ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం జరుగుతోంది. అంతగా కావాలంటే పాత బిల్లును రద్దు చేసి.. మళ్లీ తీసుకురండి. మేం ఎలాంటి అభ్యంతరాలు చెప్పకుండా మద్దతిస్తాం. బీసీ, దళితులు, మైనార్టీలు, మహిళల పట్ల ఈ బిల్లు క్షమించరాని, క్రూరమైన చర్య. ఓబీసీ సోదరుల నుంచి అధికారం లాక్కునే ప్రయత్నం జరుగుతోందన్నారు. కులగణన ప్రారంభమైందని హోంమంత్రి అమిత్ షా చెప్పారు. ఇప్పుడు కులగణనతో సంబంధం లేకుండా డీలిమిటేషన్ ఎందుకు జరుగుతోందని, విపక్షాలన్నీ దీన్ని ఓడిస్తాయని రాహుల్ గాంధీ అన్నారు. న్యాయవ్యవస్థ, ప్రైవేటు రంగం వంటి కీలక రంగాల్లో ఓబీసీలు, దళితులు ఎక్కడున్నారు? దేశ అత్యున్నత బ్యూరోక్రసీలో వీరు ఎక్కడున్నారు? ఓబీసీలకు అధికారం, భాగస్వామ్యం ఇచ్చేందుకు భాజపా సిద్ధంగా లేదు. తన ప్రాబల్యం తగ్గిపోతోందన్న భయం ఆ పార్టీకి పట్టుకుంది. దక్షిణాది, ఈశాన్య, చిన్న రాష్ట్రాలను భాజపా గౌరవించడం లేదని రాహుల్ ధ్వజమెత్తారు. లోక్‌సభలో రాహుల్ ప్రసంగిస్తూ.. ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు. మోదీని పరోక్షంగా ఇంద్రజాలికుడంటూ రాహుల్ వ్యాఖ్యానించడం సభలో గందరగోళానికి కారణమైంది. దీనిపై స్పీకర్ ఓం బిర్లా అభ్యంతరం వ్యక్తం చేయగా.. భాజపా సభ్యులు కూడా రాహుల్ తీరుపై మండిపడ్డారు. ప్రధాన మంత్రిని అవమానిస్తున్నారని, ఇందుకు రాహుల్ వెంటనే క్షమాపణ చెప్పాలని కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ద్వారా దేశంలో కులగణన డిమాండ్‌ను పక్కదారి పట్టించే ప్రయత్నం జరుగుతోందన్నారు. 'ఈ బిల్లు ఆమోదం పొందదని బీజేపీకి కూడా తెలుసు. వాళ్లంత తెలివతక్కువ వాళ్లు కాదు. ఈ బిల్లును విపక్షంలోని ప్రతి ఒక్కరూ వ్యతిరేకిస్తారని వాళ్లకు తెలుసు. అయినా ప్రధాని రెండు సందేశాలు పంపాలనుకున్నారు. ఇందులో మొదటిది.. దేశ ఎలక్టోరల్ మ్యాప్‌ను ఆయన మార్చాలను కున్నారు. రెండవది.. తాను మహిళా పక్షపాతినని మరోసారి చాటిచెప్పాలని అనుకున్నారు. బాలాకోట్ మెజిషియన్, డీమోనిటైజేషన్ మెజియన్, సిందూర్ మెజిషియన్ అక్షస్మాత్తుగా పట్టుబడ్డారు' అని రాహుల్ వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రిని ఉద్దేశించి రాహుల్ చేసిన వ్యాఖ్యలపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రధానిపై అభ్యంతరకరమైన భాష వాడటాన్ని తప్పుపట్టారు. బాలాకోట్ దాడులు, ఆపరేషన్ సిందూర్ ప్రస్తావనతో దేశాన్ని, మిలటరీని అవమానపరుస్తున్నారని అన్నారు. దేశ ప్రధానమంత్రి గురించి విపక్ష నేత ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని, ఆ వ్యాఖ్యాలను రికార్డులను నుంచి తొలగించాలని స్పీకర్ ఓం బిర్లాను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కోరారు. అందుకు స్పీకర్ అంగీకరించారు.

## ప్రపంచానికి ఇరాన్ శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రపంచ రవాణాకు కీలకంగా మారిన హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్టు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ప్రకటించారు. కాల్పుల విరమణ ఒప్పంద కాలం ముగిసేవరకూ హోర్ముజ్ పూర్తిగా తెరిచి ఉంటుందని ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఇరాన్ తాజా ప్రకటనతో.. హోర్ముజ్ జలసంధిలో ఇకపై అన్ని వాణిజ్య నౌకలకు ప్రవేశం ఉంటుంది. అంతర్జాతీయ వాణిజ్య రవాణాకు కీలకమైన ఈ జలమార్గంలో వాణిజ్య నౌకల ప్రయాణాలకు మార్గం సుగమమైంది. ఇరాన్, ఇతర దేశాల మధ్య వాణిజ్య సంబంధాలపై ప్రభావం చూపే ఈ జలమార్గంపై.. కొన్ని నెలలుగా వివాదాలు కొనసాగుతున్నప్పటికీ, కాల్పుల విరమణ సమయం ముగిసేవరకూ.. యథావిధిగా వాణిజ్య రవాణా కొనసాగించవచ్చని ఇరాన్ స్పష్టం చేసింది. కాగా.. హోర్ముజ్ జలసంధి ద్వారా రోజుకు సుమారు 20 శాతం ప్రపంచ క్రూడాయిల్ సరఫరా అవుతుందన్న విషయం తెలిసిందే. కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నంత వరకు హర్మూజ్ జలసంధి తెరిచే ఉంటుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇజ్రాయెల్-లెబనాన్ మధ్య 10 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం ఈ విషయాన్ని స్వయంగా ప్రకటించారు. అమెరికా-ఇరాన్ మధ్య శాశ్వత శాంతి ఒప్పందం కుదిరేందుకు లెబనాన్-ఇజ్రాయెల్ కాల్పుల విరమణ అంగీకారం అంశం దోహదపడే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు హర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించిందని అమెరికా అధ్యక్షుడ డొనాల్డ్ ట్రంప్ కూడా తన ట్రూత్ సోషల్ ఖాతాలో పేర్కొన్నారు. ఇరాన్ ప్రకటనతో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు ఒక్కసారిగా పతనం అయ్యాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 8 శాతం మేర క్షీణించి 90 డాలర్లకు చేరింది. డబ్ల్యూటీఐ మే నెల కాంట్రాక్ట్ 9.8 శాతం క్షీణించి బ్యారెల్ ధర 85 డాలర్లకు చేరువైంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇటీవల కాలంలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 100 డాలర్లు పైనే ట్రేడవుతూ వచ్చింది. క్రూడాయిల్ తగ్గుముఖం పట్టడం వల్ల దిగుమతులపై ఆధారపడే భారత్ వంటి దేశాలకు మేలు చేకూరుతుంది.

## వీగిన మహిళా రిజర్వేషన్ బిల్లు

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 17 :** మహిళా రిజర్వేషన్‌కు సంబంధించి రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది. కేంద్రం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయింది. లోక్‌సభలో సుదర్ఘ చర్చ అనంతరం బిల్లుపై జరిగిన ఓటింగ్‌లో మూడొంతుల మెజార్టీని సాధించలేకపోయింది. ఈ బిల్లుతో ముడిపడిన మూడు బిల్లులపై సుదీర్ఘ చర్చ అనంతరం శుక్రవారం సాయంత్రం ఓటింగ్ జరిగింది. 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్ర పాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై ఈ ఓటింగ్ జరిగింది. ఉత్కంఠ భరితంగా జరిగిన ఓటింగ్‌లో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది. బిల్లుకు అనుకూలంగా 278, వ్యతిరేకంగా 211 ఓట్లు పడ్డాయి. మొత్తం ఓటింగ్‌లో 489 మంది పాల్గొన్నారు. మహిళా రిజర్వేషన్ అమలు సవరణ బిల్లు అవసరమైన మెజారిటీ సాధించలేకపోయింది. దీనిపై శుక్రవారం లోక్‌సభలో జరిగిన ఓటింగ్ ప్రక్రియలో మొత్తం 528 మంది సభ్యులు పాల్గొన్నారు. బిల్లుకు అనుకూలంగా 298 మంది ఓటు వేయగా, వ్యతిరేకంగా 230 మంది ఓటేశారు. దీంతో మూడింట రెండొంతుల మెజారిటీ అవసరమైన 326 ఓట్లను ఎన్డీఏ సాధించలేకపోయింది. దీంతో మిగతా రెండు బిల్లులను వెనక్కి తీసుకుంటు న్నట్లు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు. ప్రధాని మోడీ మనస్సాక్షిగా ఓటేయాలని పిలుపునిచ్చినా విపక్ష కూటమి తన బలిమిని చాటింది. ఒక్కరు కూడా అనుకూలంగా కలసి రాలేదు. రాజ్యాంగ సవరణ బిల్లుకు మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం. లోక్‌సభలో మొత్తం సభ్యుల సంఖ్య 540. అంటే బిల్లు ఆమోదం పొందాలంటే కనీసం 360

## సిగాచీ బాధితులను నట్టేట ముంచారు

(మొదటి పేజీ తరువాయి)

మృతదేహాల సాక్షిగా ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ఇస్తామని ఆర్భాటంగా ప్రకటించారని తెలిపారు. కానీ ఇదంతా కంటితుడుపు చర్యే అని, బాధితులకు జరిగిన న్యాయం శూన్యమని ప్రభుత్వం అసెంబ్లీలో ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంతో తేటతెల్లమైందని పేర్కొన్నారు. యాజమాన్యం, ప్రభుత్వం కుమ్మక్కై పరిహారం లెక్కల్లో చేస్తున్న మోసం అంతా ఇంతా కాదని హరీశ్‌రావు అన్నారు. ప్రభుత్వం అసెంబ్లీలో సమర్పించిన అధికారిక లెక్కల ప్రకారం, 54 మంది బాధితులకు కలిపి ఇప్పటివరకు చెల్లించిన రూ. 24.51 కోట్లను విభజించి చూస్తే, ఒక్కో కార్మికుడి కుటుంబానికి సగటున అందిన పరిహారం కేవలం రూ. 45.40 లక్షలు మాత్రమే అని తెలిపారు. అంటే ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన కోటి రూపాయల పరిహారంలో ఇంకా ఒక్కో కుటుంబానికి దాదాపు రూ. 54.60 లక్షల చొప్పున, మొత్తంగా రూ. 29.48 కోట్ల బకాయిని ఈ ప్రభుత్వం ఎగ్గొట్టి బాధితులను నట్టేట ముంచిందని మండిపడ్డారు. దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ పేద బాధిత కుటుంబాలను గాలికి వదిలేశారని మండిపడ్డారు. ఇక్కడ మరో మోసం దాగుందని విమర్శించారు. యాజమాన్యం తాము 40 నుంచి 42 లక్షలు ఇస్తున్నామని కోర్టుల ముందు ఒప్పుకుందని చెప్పారు.

## సౌత్ జోన్‌లో రోడ్డు భద్రతకు పెద్దపీట...

### బ్లాక్‌స్పాట్లపై సంయుక్త పరిశీలన

హైదరాబాద్ సౌత్ జోన్‌లో రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు. ప్రమాదాలకు కారణమవుతున్న బ్లాక్‌స్పాట్లను గుర్తించి వాటి నివారణకు జాయింట్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించడం విశేషం. ఈ కార్యక్రమంలో జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ శ్రీ సి. రమేష్ గారు, ఆర్‌టిఓ కిష్టయ్య గారు, డీఈ శ్రీ ప్రశాంత్ గారు పాల్గొన్నారు. అలాగే ఎంవీఐలు ప్రవీందర్ రాజ్, ప్రవీణ్ కుమార్, జే. సురేష్, జి. రవీందర్, భీమ్ సింగ్ హాజరయ్యారు. ట్రాఫిక్ విభాగం నుంచి సీఐ దాసు, ఎస్ఐ కిరణ్, ఎస్ఐ రవి కూడా పాల్గొని సమగ్రంగా పరిశీలించారు. బండ్లగూడ వై జంక్షన్ రోడ్, బండ్లగూడ పిస్తా హౌస్ సమీపం, ఫూల్‌బాగ్ రోడ్, చాంద్రాయణగుట్ట ప్రాంతాల్లో ఈ సంయుక్త తనిఖీలు నిర్వహించారు. రహదారుల పరిస్థితి, ట్రాఫిక్ రద్దీ, సిగ్నల్ వ్యవస్థ, హెచ్చరిక బోర్డులు, రోడ్డు మార్కింగ్‌లను





సమగ్రంగా పరిశీలించి తక్షణ చర్యలకు రూపకల్పన చేశారు. ప్రజల ప్రాణ భద్రతే లక్ష్యంగా ఆర్టీఏ, ట్రాఫిక్ పోలీస్, జిహెచ్ఎంసి శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. ప్రమాదాలను గణనీయంగా తగ్గించే దిశగా ఈ చర్యలు ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు. సౌత్ జోన్‌లో ఇలాంటి చర్యలు కొనసాగుతూ రోడ్డు భద్రతను మరింత బలోపేతం చేస్తామని అధికారులు స్పష్టం చేశారు.

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

**చెన్నై,ఏప్రిల్ 17 :** తమిళనాడులో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. వ్యాన్ లోయలో పడ్డ ఘటనలో 10 మంది చనిపోగా.. మరి కొంతమంది తీవ్రంగా గాయపడ్డారు. కోయంబత్తూరు జిల్లాలోని వాల్పరై ఘాట్ రోడ్డులో ఈ విషాదకర ఘటన చోటుచేసుకుంది. శుక్రవారం కొండ ప్రాంతంలో ప్రయాణిస్తున్న ఓ వ్యాన్ అదుపుతప్పింది. వేగంగా వెళ్లి లోయలో పడిపోయింది. పైనుంచి కిందపడ్డంతో వ్యాన్ నుజ్జునుజ్జయింది. వ్యానులో ఉన్న పది మంది అక్కడికక్కడే చనిపోయారు. మరికొంతమంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడ్డ వారిని హుటాహుటిన ఆస్పత్రికి తీసుకెళ్లారు. పోలీసులు 10 మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కర్ణాటకలోని యాదగిరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. హైవేపై వేగంగా దూసుకు వెళుతున్న కారు టైర్ పేలింది. ఒక్కసారిగా అదుపుతప్పిన కారు.. వేగంగా వెళ్లి బస్సును ఢీకొట్టింది. దీంతో బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఆ మంటలు వేగంగా కారుకు వ్యాపించాయి. కారు, బస్సు మంటల్లో దగ్ధం అయ్యాయి. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఆరు మంది కాలి బూడిదయ్యారు. బస్సులో ఉన్న ఇద్దరు ప్రయాణికులకు స్వల్పగాయాలు అయ్యాయి.

## 30లక్షలకు పైగా ధాన్యం సేకరణ చేపట్టండి

(మొదటి పేజీ తరువాయి)

భంగం కలిగించే పోస్టులు ఎలా పెడతారని న్యాయస్థానం ప్రశ్నించింది. వాక్ స్వాతంత్రం, ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. కేంద్ర పౌరసరఫరాల శాఖ నుంచి రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులు, ఇతర అంశాలపై చర్చించారు. కేంద్ర మంత్రితో భేటీ అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..'దేశంలోనే అత్యధికంగా తెలంగాణలో వరిధాన్యం ఉత్పత్తి జరుగుతోంది. ఈ రబీ సీజన్‌లో 90 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రైతుల నుంచి కొనుగోలు చేయబోతున్నాం. వరి ధాన్యం రైతుల నుంచి కొనుగోలు చేసిన 48 గంటల్లోనే మద్దతు ధర డబ్బులు వారి ఖాతాల్లో వేస్తున్నాం. ఈ రబీ సీజన్‌లో 30 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సీఐ ద్వారా తీసుకోవాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశాం. కేంద్రం నుంచి తెలంగాణకు రూ. 1,400 కోట్లు రావాల్సి ఉంది. పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఆ నిధులను విడుదల చేయాలని కోరాం. కేంద్రం పోషకాహార పంపిణీ పథకాన్ని రద్దు చేసింది. ఇది సరైన విధానం కాదు' అని తెలిపారు. ఢిల్లీలో తెలంగాణ సీఎం పర్యటన బిజీబిజీగా సాగుతోంది. డీలిమిటేషన్‌పై హైబ్రిడ్ మోడల్‌కు మద్దతు కూడగట్టేందుకు ఆయన ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ మేరకు దక్షిణాది రాష్ట్రాల వాదనను జాతీయస్థాయిలో వినిపించేందుకు కృషి చేస్తున్నారు. ప్రోరేటాకు వ్యతిరేకంగా దక్షిణాది ముఖ్యమంత్రులను రేవంత్ సమన్వయం చేస్తున్నారు. అదే సమయంలో పలువురు కేంద్ర మంత్రులను రేవంత్ రెడ్డి కలుస్తున్నారు. తెలంగాణకు రావాల్సిన నిధులు, పథకాలపై చర్చిస్తున్నారు.

## తేజస్వీ వ్యాఖ్యలను తొలగించేలా చేయండి

**హైదరాబాద్,ఏప్రిల్ 17 :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అవమానించే విధంగా భాజపా ఎంపీ తేజస్వీ సూర్య పార్లమెంట్‌లో మాట్లాడారని మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు. తెలంగాణ ఏర్పాటును భారత్-పాకిస్థాన్ విభజనతో పోల్చడం సరికాదన్నారు. తేజస్వీ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఇందుకు లోక్‌సభ స్పీకర్‌ను ఒప్పించాలని ఆయన కోరారు. ఎంపీ విషయంలో చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డికి మంత్రి లేఖ రాశారు. ఈ లేఖపై డీజీపీ స్పందించారు. చట్టసభల్లో మాట్లాడిన అంశాలపై చర్యలు తీసుకునే అధికారం పోలీసులకు ఉండదని డీజీపీ శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ విభజనపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా తేజస్వి మాట్లాడుతుంటే బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు మౌనంగా ఉన్నారని మంత్రి మండిపడ్డారు. తెలంగాణ ఏర్పాటును భారత్-పాకిస్తాన్ విభజనతో పోల్చడం సరికాదన్నారు. ఎంపీపై చర్యలు తీసుకోవాలని డీజీపీ శివధర్‌రెడ్డిని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో డీలిమిటేషన్‌పై చర్చలో ఎంపీ తేజస్వి సూర్య పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర విభజనను ప్రస్తావిస్తూ.. బ్రిటీష్ వాళ్లు చేసిన భారత్- పాకిస్తాన్ విభజనకంటే దారుణంగా ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణను వేరే చేశారంటూ ఎంపీ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ విభజనపై ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి.

## రేవంత్‌ది అసదుద్దీన్ ఓవైసీ ఫార్మాలా...

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 17 :** దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు తగ్గకుండా డీలిమిటేషన్ ప్రక్రియ జరుగుతోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. కొత్త నాయకత్వానికి అవకాశం వస్తుందని ప్రతిపక్షాలు డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నాయని మండిపడ్డారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. అన్ని రాష్ట్రాలకు సమానంగా సీట్ల పెంపు నిర్ణయం తీసుకుంటే.. తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారు. డీలిమిటేషన్‌పై కాంగ్రెస్, బీఆర్‌ఎస్ కలిసి రాష్ట్ర ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయని మండిపడ్డారు. మహిళల రిజర్వేషన్లకు ఎంఐఎం వ్యతిరేకం. ఈ అంశంలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లను కలిపింది ఎంఐఎం పార్టీయే. సీఎం రేవంత్‌రెడ్డిది హైబ్రిడ్ ఫార్ములా కాదు.. అది అసదుద్దీన్ ఓవైసీ ఫార్మాలా అని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. అలాగే మహిళా రిజర్వేషన్ బిల్లు సవరణ, నియోజకవర్గాల పునర్విభజన అంశాలపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. విపక్షాలు రాజకీయ దురుద్దేశంతో, ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతున్నాయని ఆయన మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలును అడ్డుకోవాలనే తప్పుడు ఆలోచనతో ప్రతిపక్షాలు రాజకీయ విమర్శలు చేస్తున్నాయని కిషన్ రెడ్డి విమర్శించారు.

## సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించిన ఆర్టిజన్లు

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగులు ప్రజలను మెప్పించే పనులు చేయాలి, సమ్మెపై బ్యాన్ ఉన్నదని తెలిసి, వేసవిలో విద్యుత్తు డిమాండ్ పీక్ స్థాయిలో ఉంటుంది ఈ సమయంలో అకస్మాత్తుగా సమ్మెకు వెళ్లడం సరైనది కాదని డిప్యూటీ సీఎం తెలిపారు. చర్చల ద్వారానే సమస్యల పరిష్కారం జరుగుతుందని డిప్యూటీ సీఎం ఈ సందర్భంగా తెలిపారు. ఆర్టిజన్ల సమస్యలపై మానవీయ కోణంలో ప్రజా ప్రభుత్వం ఆలోచన చేస్తుందని తెలిపారు. విద్యుత్ సంఘాల నేతలు ఎప్పుడు వచ్చినా ప్రభుత్వం చర్చలు చేస్తుంది, వారి సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు పోతుందని జేఏసీ నాయకులకు డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. ఆర్థిక భారం లేకుండా మానవీయ కోణంలో పరిష్కరించగలిగే సమస్యలపై ఆర్టిజన్ల జేఏసీతో ట్రాన్స్కో సిఎండి చర్చలు జరుపుతారు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని డిప్యూటీ సీఎం ఈ సందర్భంగా తెలిపారు. చర్చల్లో ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఆర్టిజన్ల కో చైర్మన్లు చంద్రారెడ్డి, శ్రీధర్ గౌడ్, చందర్ సింగ్ ఠాకూర్, వైస్ చైర్మన్ సంతోష్, కోశాధికారి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తేజస్వీ వ్యాఖ్యలు పార్లమెంట్ ముందు ఎంపిల నిరసన

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 17 :** పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు ఆందోళనకు దిగారు. ప్లకార్డులు పట్టుకుని బైఠాయిచారు. తెలంగాణ ఏర్పాటును భారత్ - పాకిస్థాన్ విభజనతో పోల్చుతూ భాజపా ఎంపీ తేజస్వీ సూర్య లోక్‌సభలో చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను తప్పుబట్టారు. ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమాన్ని అవమానించవద్దని ప్లకార్డులు ప్రదర్శించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి వ్యతిరేకంగా కూడా ఎంపీలు నినాదాలు చేశారు. ఎంపిలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, వేం నరేందర రెడ్డి, కడియం కావ్య తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్సి ఫిట్మెంట్ ప్రకటించి పెండింగ్ డీఏలు విడుదల చేయాలి

- ఉద్యోగుల హెల్త్ కార్డులు విడుదల చేయాలి,సిపిఎస్ ను రద్దు చేయాలి.
- 13వేల కోట్ల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి.
- టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్



**టేకులపల్లి/మన ప్రజావాణి (ఏప్రిల్ 17):** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఇవ్వాల్సిన పిఆర్సి ఫిట్మెంట్ను ప్రకటించి వెంటనే అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని,13 వేల కోట్ల పెండింగ్ బిల్లులను వెంటనే వ్యక్తిగత ఖాతాలలో జమ చేయాలని, సిపిఎస్ ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, సెప్టెంబర్ ఒకటి 2003 తరువాత నియామకం పొందిన 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపచేయాలని, కాంట్రాక్టు ఉద్యోగ ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించి, వారికి హెల్త్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ, టీజీఈ జెఏసి ఆధ్వర్యంలో ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల గంగారంలో మధ్యాహ్న భోజనం విరామ సమయంలో నినదిస్తూ, నిరసన తెలపడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే, వచ్చిన ఆరు నెలల లోపు పిఆర్సి ఫిట్మెంట్ ప్రకటించి అమలు చేస్తామని, పెండింగ్ డిఎ లన్నింటిని వెంటనే విడుదల చేస్తామని, సిపిఎస్ ను రద్దు చేస్తామని, ఇచ్చిన మాటను నిలుపుకోవాలని, పే రివిజన్ కమిషన్ రిపోర్టును తెప్పించుకోకుండా, కమిషన్ కాలవ్యవధిని పొడిగిస్తూ, ఉపాధ్యాయ ఉద్యోగులకు అన్యాయం చేస్తున్నారని, వెంటనే రిపోర్టును తెప్పించుకొని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపి ఫిట్మెంట్ను ప్రకటించి,పిఆర్సిని అమలు చేయాలని వారు కోరారు. ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్ల 13వేల కోట్ల పెండింగ్ బిల్లులు అన్నింటిని ఒకేసారి విడుదల చేసి వారికి న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వం ముందుంచిన 63 డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు డి.జగన్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.రామారావు, టిపిటిఎఫ్ మండల కార్యదర్శి జి.నందా, ఉపాధ్యాయులు కె.ఎర్రయ్య, డి.వీరన్న, ఎం.శ్రీనివాసరావు, టీ.బిక్షమయ్య, ఎం.రాంబాబు, బి.కస్నా నాయక్, బి.వీరన్న, బి.శ్రీవాణి, టి.వెంకటరమణ, జి.బిచ్చు, జానయ్య పాల్గొన్నారు.

# అఖిలభారత హిందూ ఐక్యవేదిక నూతన కమిటీల ఏర్పాట్లు



**నంద్యాల జిల్లా శ్రీశైలం ఏప్రిల్ 17 ( ప్రజావాణి ):** రాష్ట్రంలో ఏడు ముఖ్యమైన దేవాలయాల లో హిందూ ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ముఖ్యమైన దేవాలయాలలో నూతన కమిటీలు ఏర్పాటు చేయబోతున్నారు.

ముఖ్య విషయాలు :

1. హిందూ దేవాలయాలలో అన్యమతస్తులు పెరిగిపోతున్నారు. వాటిని నిర్మూలించడానికి ఎండోమెంట్ యాక్టు కచ్చితంగా అమలు చేయుంచుట,
2. శ్రీశైల దేవస్థానం నుండి పెద్ద దేవాలయాలను స్వయం ప్రతిపత్తి కలిగించి, హిందువులతో మాత్రమే స్వయంపాలన అమలు చేయుంచుట.
3. వ్యాపార దుకాణాలు, వ్యాపార సముదాయాలలో ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు, దుకాణాలలో పనిచేసే కార్మికులందరూ హిందువులతో మాత్రమే కల్పించే విధంగా చర్యలు చేపట్టటం.

ముఖ్యమైన దేవాలయాలలో అన్య మతస్థులు పెరిగి పోవడం చాలా బాధాకరం, హిందువులు ఐక్యంగా ఉంటే, ఇటువంటి అన్నింటినీ అరికట్టి హిందూ దేవాలయాల చట్టాలను అమలు చేయుంచవచ్చు. ముఖ్యంగా రాష్ట్ర కమిటీలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర మరియు కర్ణాటక రాష్ట్రంలలో కూడా కమిటీలు ఏర్పాటు. తరువాత ముఖ్యమైన దేవాలయాలలో నూతన కమిటీల ఏర్పాటుకు హిందువులంతా సహకరించాలని కోరుతూన్నాము.

# ప్రతి ఒక్క వాహనదారుడు బాధ్యతగా నడపాలి

- కేవలం అతి వేగం వల్లే 60శాతం ప్రమాదాలు జరుగుతున్నాయి.
- రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలిస్తే.
- రహవీర్ పథకం కింద 25000/-ప్రోత్సాహం గా ప్రభుత్వం అందజేత.
- రోడ్డు భద్రత నియమాలు పాటిస్తేనే ప్రమాదాల నివారణ సాధ్యం
- రాష్ట్ర రైల్వే, రోడ్డు భద్రత ఐజీపీ రమేష్ నాయుడు
- ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా సిరిసిల్లలో అరైవ్.. అలైవ్ కార్యక్రమం
- డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం, సీపీఆర్ ప్రథమ చికిత్స పై శిక్షణ, అవగాహన









**రాజన్న సిరిసిల్ల/ప్రజావాణి :** ప్రతి ఒక్క వాహనదారుడు వాహనాలను బాధ్యత గా నడపాలని,జాగ్రత్తలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని రాష్ట్ర రైల్వే, రోడ్డు భద్రత ఐజీపీ రమేష్ నాయుడు పేర్కొన్నారు. ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ,రవాణా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీ నుంచి 18వ తేదీ నుంచి వారోత్సవాల సందర్భంగా అరైవ్.. అలైవ్ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని కె కన్వెన్షన్ హాల్ లో జిల్లాలోని ఆర్టీసీ, విద్యాసంస్థలు, ఆటో, మున్సిపల్,ట్రాక్టర్ ఇతర వాహనాల డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం, సీపీఆర్ ప్రథమ చికిత్సపై శిక్షణ, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రైల్వే, రోడ్డు భద్రత ఐజీపీ రమేష్ నాయుడు, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్,ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు. ఈసందర్భంగా

**రాష్ట్ర రైల్వే, రోడ్డు భద్రత ఐజీపీ రమేష్ నాయుడు మాట్లాడుతూలి ...**

ప్రమాదాలు జరిగినప్పుడు ముందుగా స్పందించి ప్రాణాలు కాపాడేది వాహనాల డ్రైవర్లేనని తెలిపారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, నిబంధనల మేరకు మాత్రమే ప్రయాణికులను ఎక్కించుకోవాలని సూచించారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థుల భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని,అలాగే విద్యార్థుల రవాణాలో డ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. 'రహావీర్' పథకం కింద ప్రమాదం జరిగిన గంటలోపు బాధితులను సమీప ప్రధాన రహదారుల వెంబడి ఉన్న ఆసుపత్రులకు తరలిస్తే, వారికి వారం రోజులపాటు ఉచిత చికిత్స అందిస్తూ.. రూ.1,50,000 వరకు కేంద్ర ప్రభుత్వం సహాయం అందిస్తుందని వివరించారు. ప్రమాద సమయంలో భయపడకుండా బాధితులను ఆసుపత్రికి చేర్చిన వారికి 'రహావీర్' పథకం కింద రూ.25,000 ప్రోత్సాహకం గా ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.

నిర్లక్ష్యంగా వాహనాలు నడపవద్దని, ప్రతి డ్రైవర్ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. తెలంగాణలో రోజుకు సుమారు 70 రోడ్డు ప్రమాదాలు నమోదవుతున్నాయని అందులో 20 వరకు మరణాలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఓవర్ స్పీడ్, తప్పుగా ఓవర్ టేకింగ్ చేయడం వంటి కారణాల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. వాహనాలు 80 కిమీ వేగ పరిమితి లోపలే నడపాలని, ముఖ్యంగా ప్రధాన రహదారులపై ఉన్న స్పీడ్ సైన్ బోర్డులను పాటించాలని సూచించారు. సీట్ బెల్ట్ ధరించకపోవడం, హెల్మెట్ పెట్టుకోకపోవడం వలన ప్రమాదాల తీవ్రత పెరుగుతోందని హెచ్చరించారు. మనం వాహనాలు నడుపుతున్నపుడు ఇతరులకు ఇబ్బందులు రాకుండా వ్యవహారించాలని సూచించారు. డ్రైవింగ్ చేసే ముందు కుటుంబం ఉందని గుర్తు చేసుకోవాలని అన్నారు. ముఖ్యం గా సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చెయ్యకూడదని హేచ్చరించారు.

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ**

సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు వివిధ శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు. దేశంలో గత ఏడాది 4,70,000 ప్రమాదాలు జరిగాయని, దానిలో 1,70,000 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు .యుద్ధాలు, వ్యాధుల ఇతర కారణాలతో ఎక్కువ మరణాలు జరగడం లేదని, రోడ్డు ప్రమాదాల్లోనే ఎక్కువ మంది మృతి చెందుతున్నారని వెల్లడించారు. రోడ్డు ప్రమాదాలతో కుటుంబాలు వీధిన పడుతున్నాయని పేర్కొన్నారు. తమ కుటుంబ, పిల్లల బాధ్యతను గుర్తు పెట్టుకొని జాగ్రతగా వెళ్లాలని పేర్కొన్నారు. స్కూల్ ఆటోలు, బస్సులలో పరిమితికి మించి విద్యార్థులను తరలించవద్దని స్పష్టం చేశారు. డ్రైవర్లకు కంటి పరీక్షలతో ఎంతో మేలని, వైద్యుల సూచన మేరకు కంటి అద్దాలు వాడాలని సూచించారు.

**జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే మాట్లాడుతూ**

ఎక్కువ ప్రమాదాలు డ్రంక్ అండ్ డ్రైవ్ తోనే అవుతున్నాయని తెలిపారు. జనవరి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అలాగే జిల్లాలో రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. జిల్లాలో రోడ్ సేఫ్టీ కమిటి ఆధ్వర్యంలో జిల్లాలో 08 బ్లాక్ స్పాట్స్ గుర్తించడం జరిగింది. కొదురుపాక బ్రిడ్జ్ చౌరస్తా, నందికమాన్ చౌరస్తా, వేములవాడ తిప్పాపూర్ బస్టాండ్ చౌరస్తా,సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా, పెద్దూర్, ఎల్లారెడ్డిపేట హెచ్పి పెట్రోల్ బాంక్ వద్ద, తంగళ్ళపల్లి పద్మనగర్,, సారంపల్లి లుగా గుర్తించడం జరిగిందని ఆయా ప్రాంతాల్లో జాగ్రత్త చర్యలు చేపట్టడం జరిగిందని వాహనాదాహరులు జాగ్రత్తగా వెళ్లాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్ వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, సైకిల్ నడిపే పిల్లలు దానికి వాడే హెల్మెట్ వినియోగించాలని తెలిపారు. మైనర్లు వాహనాలు నడపవద్దని ఒకవేళ నడిపి పట్టుబడితే వారి తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. త్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవ్ చేయవద్దని సూచించారు. ప్రతి వాహనదారుడు సామాజిక బాధ్యతగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు. ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని, మేజర్లకే జాగ్రత్తలు చెపుతూ వాహనాలు ఇవ్వాలని స్పష్టం చేశారు.

**అనంతరం వాహనాల డ్రైవర్లతో కలసి రహదారి భద్రత పై ప్రతిజ్ఞ చేయించారు.**

ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీలు నాగేంద్రచారి, శ్రీనివాసులు, జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ కుమార్, జిల్లా వైద్యాధికారి రజిత,తహసీల్దార్ మహేష్ కుమార్, సీ.ఐ లుశ్రీనివాస్, నాగేశ్వరరావు, వెంకటేష్, వీరప్రసాద్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్,మధుకర్,ఆర్.ఐ లు మధుకర్, రమేష్, యాదగిరి, సురేష్,ఎస్.ఐ లు, పోలీస్, రవాణా శాఖ అధికారులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏరైవ్ -ఏ లైవ్ బాన్సువాడలో నిర్వహించిన రవాణా శాఖ అధికారి డి.టి.ఓ . జె .శ్రీనివాస్



**ప్రజావాణి ఏప్రిల్:17 కామారెడ్డి జిల్లా ప్రతినిధి :** ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక లో భాగంగా అర్రైవ్ – అలైవ్ కార్యక్రమం బాన్సువాడ బస్ స్టేషన్ లో జరిగినది.డి టి ఓ .శ్రీనివాస్ గారి ఆదేశాల మేరకు విచ్చేసిన సహాయక మోటార్ వెహికల్స్ తనిఖీ అధికారులు జెడ్.రజినీ భాయి, కె. ఉదయ్ కుమార్ రోడ్డు భద్రత, ప్రమాదాలపై అవగాహన పై మాట్లాడారు. భద్రతా ప్రమాణాలు పాటించాలి అని, ట్రాఫిక్ రూల్స్ కి లోబడి రహదారి ని ఉపయోగించి సురక్షితంగా గమ్యానికి చేరాలి అని వివరించారు. ఈ కార్యక్రమంలో లో ఆర్టీసీ సిబ్బంది మరియు ప్రయాణీకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జల్ పక్వాడా కార్యక్రమం: మర్రిగూడెం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో :





**ప్రజావాణి ప్రతిని ధి కూనవరం మండలం ఏప్రిల్ 17:** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం మర్రిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జల్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. నీటి వసతులను ఏ విధంగా పరిరక్షించాలో, రాబోయే కాలంలో భూగర్భ జలాలను ఏ విధంగా పెంపొందించాలో ప్రధానోపాధ్యాయులు యస్. వెంకట్రావ్ తెలియజేయడం జరిగింది. నీటి విశిష్టతను తెలుపుతూ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. క్విజ్, వకృత్వ పోటీలను కూడా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేసారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ,ఉపాధ్యాయిణులు భవాని, రాధా,అనిల్ కుమార్,సీత, శాంతి, కాళేశ్వరరావు, కామేశ్వరరావు, రాజులు, మమత, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంకాళమ్మ వారికి విశేష పూజలు



**నంద్యాల జిల్లా శ్రీశైలం ఏప్రిల్ 17( ప్రజావాణి) :** లోకకల్యాణం కోసం శ్రీశైలక్షేత్ర గ్రామదేవత అయిన శ్రీ అంకాళమ్మవారికి ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతీ శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మ వారికి దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) ఈ విశేషపూజ జరిపించబడుతోంది. ఇందులో భాగంగా శ్రీఅంకాళమ్మవారికి అభిషేకం, విశేషఅర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారికి చివరలో కుడివైపున ఉత్తరముఖంగా ఉంది. ప్రకృతి శక్తుల యొక్క కళలే గ్రామ దేవతలని దేవీభాగవతంలో చెప్పబడింది. కాగా ఈ ప్రకృతి అంతా ఆదిపరాశక్తి స్వరూపమేనని మన ఆర్షవాఙ్మయం చెబుతోంది. చతుర్భుజాలను కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన డమరుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట మకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను,కంఠాభరణాలను కలిగి ఉంటుంది కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం,గంధోదకం, పుష్పోదకం,జలముతోవిశేషఅభిషేకం అర్చనలు నిర్వహించబడ్డాయి.

# రాష్ట్రంలో ఉద్యోగులకు సంబంధించిన దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యలను న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించాలి





**చిలుకూరు ఏప్రిల్17(ప్రజావాణి):** జాక్టో రాష్ట్ర శాఖ పిలుపు మేరకు భోజన విరామ సమయంలో తెలంగాణ ఎంప్లాయిస్, టీచర్స్,పెన్షనర్స్ జాక్ చిలుకూరు ఆధ్వర్యంలో చిలుకూరు మండల తహసిల్దార్ ధ్రువకుమార్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. టీజీ జాక్ ప్రభుత్వానికి తమ ప్రధాన డిమాండ్లు అయిన జూన్ 2వ తేదీ నాటికి పిఆర్సి అమలుచేయాలని,రిటైర్ అయిన ఉద్యోగులకు పెండింగ్ బిల్స్ అన్ని క్లియర్ చేయాలని, ప్రకటిత ఈహెచ్ఎస్ తక్షణమే అమలు చేస్తూ ఉద్యోగులందరికీ హెల్త్ కార్డు జారీ చేయాలని, సిపిఎస్ రద్దు చేసి ఓపియస్ విధానం పునరుద్ధరించాలని,2004 సెప్టెంబర్ ఒకటి తేదీకి ముందు నియామకమైన ఉద్యోగులకు ఓపిఎస్ అమలు చేయాలని, పెండింగ్ బిల్లులతో పాటుగా పెండింగ్ డిఏలు విడుదల చేయాలని, గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల సమస్యలను పరిశీలించాలని, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు చేపట్టాలని,ఉద్యోగుల సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించాలని వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ లింగయ్య ఎస్టియు ప్రెసిడెంట్ ,కె నాగేశ్వరరావు పిఆర్టియు ప్రెసిడెంట్,మైసయ్య యుటిఎఫ్ ప్రెసిడెంట్,పి నరసింహా రావు ,ఎస్టియు జనరల్ సెక్రెటరీ, బి సైదా పీఆర్టీయు జనరల్ సెక్రెటరీ, శ్రీపాల్ రెడ్డి యుటిఎఫ్ జనరల్ సెక్రెటరీ,వి.నాగేశ్వరరావు ఎస్టియు స్టేట్ ఉపాధ్యాయులు,జి కిరణ్ పంచాయతీ సెక్రెటరీ ప్రెసిడెంట్ చిలుకూరు,హనుమంతరావు జిహెచ్ఎం,వై శ్రీనివాసరావు, జనార్ధన్,సుక్య,,రఘు ,రామాంజనేయులు ,వీరన్న నాయక్, శ్యాం సుందర్,సీతయ్య ఆర్ ఐ, కె వీరబాబు,జి రామారావు జ్యోతి,సారిక ,నరేష్ ,రామారావు మల్లేష్,మట్టయ్య, నర్సయ్య పాల్గొన్నారు.

# తిమ్మాయిపల్లి గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు



**బెజ్జంకి, ఏప్రిల్ 17(ప్రజావాణి):** సిద్ధిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని తిమ్మాయిపల్లి గ్రామంలో సర్పంచ్ దేవనబోయిన సత్యవ్వ--పోచయ్య చేతుల మీదుగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహన దారులకు,గ్రామ ప్రజలకు వేసవి కాలంలో తాగునీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ శ్రీనివాస్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, సిఏ రేణుక,సంధ్య, శ్రీలత, కల్లూరి ప్రభాకర్, కల్లూరి బాలయ్య, చాడ బాల్ రెడ్డి, దేవనబోయిన అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల కోసం పోరాడితే అక్రమ కేసులా?

- వక్ఫ్ బోర్డు ర్యాలీ లో పాల్గొన్న బిజెపి నేతలకు నోటీసులు
- ప్రజలపై కేసులు పెట్టడం, దాడులు చేయడమేనా ప్రజా ప్రభుత్వం!
- కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే గుణపాఠం చెప్తారు



**మేడిపల్లి ఏప్రిల్ 17 (మన ప్రజావాణి)**వక్ఫ్ బోర్డు ర్యాలీలో బీజేపీ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి గోనె శ్రీనివాస్,బోడుప్పల్ ఈస్ట్ డివిజన్ ప్రధాన కార్యదర్శి తుప్పత్ ఆనంద్ పాల్గొన్నందుకు 22 మంది బీజేపీ నాయకులు,అమాయక ప్రజల పైన అక్రమ కేసులు బుక్ చేసి నోటీసులు ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఓట్లతో గెలిచి ప్రజల సమస్యలను గాలికి వదిలేసిన కాంగ్రెస్ సర్కార్ ప్రజల కోసం ప్రజా సమస్యలపై పోరాడే వారిపై అక్రమ కేసులు బనాయించడం సిగ్గుచేటని, పుండు మీద కారం చల్లినట్టు వక్ఫ్ బోర్డు సమస్యతో బోడుప్పల్ పరిధిలో సుమారు పదివేల కుటుంబాలు అవస్థలు పడుతున్నాయని,ఎన్నికల్లో ఇచ్చిన హామీని విస్మరించిన కాంగ్రెస్ అమాయక ప్రజల పైనే కేసులు నమోదు చేసి నోటీసులు పంపడం ఇదెక్కడి న్యాయం అని ప్రశ్నిస్తున్నారు.ఈ ప్రజా సమస్యలను పరిష్కరించలేని ప్రజా ప్రభుత్వం ప్రజలపై దాడులు చేయడంలో ముందుంటుందని,రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని గోనే శ్రీనివాస్, తుప్పత్ ఆనంద్ అన్నారు

# మహిళా రిజర్వేషన్ బిల్లు మహిళల భవిష్యత్తుకు మైలురాయి


- ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో విశ్వ గురువుగా భారత్
- మహిళా బిల్లుకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు
- బోడుప్పల్ బీజేపీ 434 బూత్ అధ్యక్షురాలు తుప్పత్ ఉమాదేవి



**మేడిపల్లి ఏప్రిల్ 17( మన ప్రజావాణి)** దేశ రాజకీయాల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లు చారిత్రాత్మక నిర్ణయమని బోడుప్పల్ బీజేపీ 434 బూత్ అధ్యక్షురాలు తుప్పత్ ఉమా దేవి అన్నారు.ఈ బిల్లు అమలులోకి వస్తే మహిళల ప్రాతినిధ్యం గణనీయంగా పెరిగి,సమాజంలో సమానత్వం బలపడుతుందని ఆమె పేర్కొన్నారు.మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ చాటుతున్నప్పటికీ, రాజకీయాల్లో వారికి తగిన అవకాశాలు లభించలేదని ఆమె అన్నారు.ఈ బిల్లు ద్వారా మహిళలకు రాజకీయాల్లో స్థిరమైన స్థానం లభించి,నిర్ణయాత్మక పాత్ర పోషించే అవకాశం వస్తుందని ఆమె తెలిపారు.గ్రామీణ ప్రాంతాల నుంచి నగరాల వరకు మహిళల భాగస్వామ్యం పెరగడం వల్ల ప్రజా సమస్యలకు సమగ్ర పరిష్కారాలు లభిస్తాయని ఆమె అభిప్రాయపడ్డారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను వారు స్వయంగా చర్చించి పరిష్కరించగల సామర్థ్యం ఈ బిల్లుతో మరింత పెరుగుతుందని చెప్పారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి ఆమె అభినందనలు తెలియజేస్తూ,మహిళా రిజర్వేషన్ బిల్లును త్వరితగతిన అమలు చేయాలని కోరారు.భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాలలో విశ్వ గురువుగా ఎదిగిందని,నేడు మహిళా బిల్లుతో మరో నూతన చరిత్రకు నాంది పలికాడు, రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు మద్దతు తెలిపాలని, మహిళా బిల్లుకు సహకరించిన రాజకీయ పార్టీలకు ప్రజాప్రతినిధులకు తుప్పత్ ఉమాదేవి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు

**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 17:** శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గరిడేపల్లి ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఎక్రే క్యాంపు శిబిరాన్ని వెంకట్రాంపురం గ్రామంలో సర్పంచి కీసర వెంకటరమణ బుచ్చిబాబు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ వి నరేష్ మాట్లాడుతూ ఆయుష్మాన్ ఆరోగ్య శిబిర్ క్యాంపు ఎక్రే క్యాంపు టీబి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశాన్ని చేరత దేశంగా మార్చే లక్ష్యం వేగవంతం చేయటానికి నిర్వహించే 100 రోజుల కార్యక్రమం అన్నారు ఈ కార్యక్రమం ద్వారా క్షయ వ్యాధి నిర్ధారణ కొరకు స్పోటం పరీక్షలు మరియు ఎక్రే పరీక్షలు చేయడం జరిగినది. జఎ టీ వి ఇంజక్షన్ వేయటం వలన ముందస్తుగా వ్యక్తి శరీరంలో బ్యాక్టీరియా ఉన్నదా లేదా ముందస్తుగా తెలుసుకునే ఇంజక్షన్ ను ఎఎ టీ వి అంటారు ఎక్రే ద్వారా ఊపిరితిత్తులు ఏ విధంగా పనిచేస్తున్నాయి తెలుసుకోవడం జరుగుతుందన్నారు ఎక్రే గాని స్పో తం పరీక్షలు కానీ పాజిటివ్ నిర్ధారణ అయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గరిడేపల్లి యందు ఉచితముగా టి బి మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు టిబి స్పో టం పాజిటివ్ ఉన్న వ్యక్తులు బరువు తగ్గటం రెండు వారాల కంటే ఎక్కువగా దగ్గు రావడం బరువు కోల్పోవడం ఆయాస పడటం తలనొప్పి జ్వరము నిరంతరంగా వస్తుంది ఇటువంటి లక్షణాలను బట్టి టీబి ఉండొచ్చని చెప్పగలము అదేవిధంగా ఎండలు తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు



11 గంటల లోపు మరియు నాలుగు గంటల తర్వాత పనికి వెళ్లాలని సూచించారు గర్భిణీలు బాలింతలు చిన్నపిల్లలు 60 సంవత్సరాల పైబడిన వారు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు వీరు వడదెబ్బకు గురికాకుండా చూసుకోవాలని తెలియజేయడం జరిగినది శరీర



ఉష్ణోగ్రత పెరగడం వలన వణుకు పుట్టడం మొదటగా ఉండటం ఫిట్స్ రావడం పాక్షికంగా అపస్మారక స్థితిలోకి వెళ్లడం జరుగుతుందని వివరించారు ఈ యొక్క లక్షణాలు ఉన్నవారు తరచుగా మంచినీళ్లు త్రాగటం మజ్జిగ నిమ్మరసం కొబ్బరి నీళ్లు పళ్ళ రసాలు తీసుకోవాలని సూచించారు అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళితే కాళ్లకు చెప్పులు ధరించటం టోపీ గొడుగు తేలకపాటి తెల్లని కాటన్ దోస్తులు ధరించాలని సూచించారు రోడ్లపై దొరికే పానీయాలు తీసుకోకూడదని కోరారు ప్రతి గ్రామపంచాయతీ అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు పోస్ట్ ఆఫీస్ ఫీల్డ్ అసిస్టెంట్ రేషన్ డీలర్ల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందని చెప్పారు అత్యవసర పరిస్థితులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు వైద్య సేవలు వినియోగించుకోవాలని డాక్టరు తెలిపారు

# ప్రతి విద్యార్థి చదివే నైపుణ్యం సాధించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ముదిగొండ ప్రతినిధి మన ప్రజావాణి ఏప్రిల్ 17:**ప్రతి విద్యార్థి చదివే నైపుణ్యం సాధించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.ముదిగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన "ఎవ్రీ చైల్డ్ రీడ్స్ సెలబ్రేషన్స్" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం పై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ముదిగొండ మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో మమేకమై వారి పఠన నైపుణ్యాలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు స్కిట్లు ప్రదర్శించడం, కథలు చదవడం, ఆత్మ విశ్వాసంతో పఠనం చేయడం వంటి కార్యక్రమాలు చూసి తాను ఎంతో ఆనందానికి లోనయ్యానని కలెక్టర్ తెలిపారు. "ఎవ్రీ చైల్డ్ రీడ్స్" కార్యక్రమం ప్రారంభించిన ఉద్దేశ్యం నెరవేరుతోందని, సాధించిన పురోగతిపై సంతోషం వ్యక్తం చేశారు.చదవడం ఒక అత్యంత ముఖ్యమైన నైపుణ్యమని, చదవగలిగితే రాయడం, మాట్లాడడం సులభమవుతాయని అన్నారు. చదవలేని పిల్లలకు ఆత్మవిశ్వాసం తగ్గిపోతుందని, ఈ సమస్యను ప్రారంభ దశలోనే పరిష్కరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 29 వేల మంది విద్యార్థులు పఠన నైపుణ్యాలు సాధించారని తెలిపారు.ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని స్వంతంగా స్వీకరించి విజయవంతం చేయడం అభినందనీయమని, ప్రతి ఉపాధ్యాయునికి తన అభినందనలు తెలియజేశారు. ప్రారంభంలో కేవలం 12-13 శాతం మంది విద్యార్థులు మాత్రమే వాక్యాలు చదవగలిగితే, ప్రస్తుతం అది 84 శాతానికి పెరగడం ఉపాధ్యాయుల కృషి ఫలితమని తెలిపారు. మిగిలిన 16 శాతం మంది విద్యార్థులు కూడా పఠన నైపుణ్యాలు సాధించేలా కృషి చేయాలని సూచించారు.ప్రతి రోజూ ఒక గంట







సమయం కేటాయిస్తూ పఠన నైపుణ్యాల పెంపుకు ఈ కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం జూన్ 12 నుంచి మరింత ఉత్సాహంతో కార్యక్రమాన్ని కొనసాగించి, ఇండిపెండెన్స్ డే నాటికి 100 శాతం పఠన నైపుణ్యాలు సాధించాలని లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు.వాక్యాలు చదవడమే కాకుండా, ప్రవాహంగా చదవడం, అర్థం చేసుకోవడం కూడా సమానంగా ముఖ్యమని అన్నారు. 3వ తరగతికి నిమిషానికి 30 పదాలు, 4వ తరగతికి 40 పదాలు, 5వ తరగతికి 50 పదాలు చదవగలిగే లక్ష్యాలను సాధించాలని సూచించారు. చదివిన విషయాన్ని అర్థం చేసుకునే సామర్థ్యం కూడా పెంపొందించాల్సిన అవసరం ఉందని అన్నారు.ఉపాధ్యాయులు ప్రత్యేకంగా రూపొందించిన టిఎల్ఎం చాలా ఉపయోగకరంగా ఉందని, ముదిగొండలో నిర్వహించిన టిఎల్ఎం మేళా, పోటీలు ప్రశంసనీయమని తెలిపారు.బడి బాట కార్యక్రమంలో "ఎవ్రీ చైల్డ్ రీడ్స్" వీడియోలను ప్రదర్శించి, ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు సంఖ్యను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమం కలెక్టర్గా తనకు అత్యంత సంతృప్తి ఇచ్చిందని, ఒకసారి పిల్లలు చదవడం ప్రారంభిస్తే వారికి ఇక ఎలాంటి అడ్డంకి ఉండదని తెలిపారు.ఆనతరం ప్రతిభ కనబడిన విద్యార్థులకు బహుమతులు, మెమెంటో, ప్రశంస ప్రతాలను కలెక్టర్ బహుకరించారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 17** శుక్రవారం గరిడేపల్లి సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్ మరియు డాక్టర్ వి నరేష్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గరిడేపల్లి కేజీబీవీ స్కూల్ ని సందర్శించి దోమల మందు పిచికారి చేయించడం జరిగినది సీజన్ వ్యాధుల గురించి మరియు పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీరు నిలువ ఉండటం వలన దోమలు స్థావరం ఏర్పాటు చేసుకొని అవి కుట్టడం వలన మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా వ్యాధులు రావడం జరుగుతుందని చెప్పారు కలుషితమైన ఆహార పదార్థాలు ఈగలు వాలిన ఆహార పదార్థాలు తినడం వలన టైఫాయిడ్ నీల విరోచనాలు బంక విరోచనాలు కలరా సంభవించే అవకాశం ఉన్నందున వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించాలని వేడివేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని నీళ్లు కాచి వడబోసి త్రాగాలని అవగాహన నిర్వహించడం జరిగినది బాలికలకు అందరికీ హెచ్పీవీ వ్యాక్సిన్ మరియు వడదెబ్బ గురించి అవగాహన కల్పించడం జరిగింది హెచ్ పి వి వ్యాక్సిన్ 14 సంవత్సరాల పిల్లలు తీసుకొని క్యాన్సర్ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్పీవీ వ్యాక్సిన్ అందుబాటులో ఉన్నది కాబట్టి 14 సంవత్సరాల బాలికలు ఈ వ్యాక్సిన్ తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరారుఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంజీవ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ తీగల నరసింహా సూపర్వైజర్ వెంకటరమణ ఏఎన్ఎం అంజలి స్కూల్ సిబ్బంది గరిడేపల్లి గ్రామ పంచాయతీ సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# గురుకుల డిగ్రీ బాలుర కళాశాలలో ప్రవేశాల దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం



**మన ప్రజావాణి। పినపాక నియోజకవర్గం। ఏప్రిల్ 17:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మిట్టగూడెం గ్రామంలో ఉన్న తెలంగాణ గిరిజన గురుకుల డిగ్రీ బాలుర కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రవేశాల కోసం దరఖాస్తుల స్వీకరణ సోమవారం నుండి ప్రారంభమవుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ రవి బండారుపల్లి తెలిపారు.ఈ నెల 20వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు అభ్యర్థులు దరఖాస్తులు సమర్పించవచ్చని ఆయన పేర్కొన్నారు. దరఖాస్తు ప్రక్రియ ముగిసిన అనంతరం జూన్ 3వ తేదీన కౌన్సిలింగ్ నిర్వహించి అర్హులైన విద్యార్థులకు ప్రవేశాలు కల్పించనున్నట్లు వెల్లడించారు.ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గిరిజన విద్యార్థుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న ఈ గురుకుల విద్యా సంస్థలు మంచి వేదికగా నిలుస్తాయని ప్రిన్సిపాల్ సూచించారు.అభ్యర్థులు అవసరమైన ధృవపత్రాలతో సమయానికి దరఖాస్తులు సమర్పించాలని, మరిన్ని వివరాలకు కళాశాల కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన తెలిపారు.

# ఉపాధ్యాయ సమస్యలపై తాసిల్దార్ కు వినతి

- వెంటనే పెండింగ్ డిఏలు విడుదల చేయాలి.
- 13 వేల కోట్ల పెండింగ్ బిల్లును విడుదల చేయాలి.



**నస్రుల్లాబాద్ ఏప్రిల్ 17 (ప్రజావాణి)** నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ పింఛన్లకు ఇవ్వవలసిన పిఆర్సి ప్రకటించి వెంటనే ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని. తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన మండల పి ఆర్ టి యు అధ్యక్షులు గునిగిరి హనుమాన్లు. సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానానికి పునరుద్దించాలని సెప్టెంబర్ 1 2003 తర్వాత నియమకం పొందిన 2023 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ కు విధానానికి వర్తింపు చెయ్యాలని. ఉద్యోగుల హెల్త్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ. టి జి ఈ జె ఎస్ సి ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజనం విరమణ సమయంలో నిరాశన తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మండల అధ్యక్షులు గునిగిరి హనుమాన్లు, శ్రీ చంద్, విట్టల్, వెంకట్ స్వామి, ప్రియాంక, వంగ సుజాత, హనుమాన్ యాదవ్, భూమయ్య, సంజీవులు, లక్ష్మణ్ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ తీగలు తెగిపడటం స్థానికుల్లో భయాందోళన..

- పట్టించుకోని విద్యుత్ అధికారులు





**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి,ఏప్రిల్,17:** నేషనల్ 163 హైవే రోడ్డుపై పరిగి పట్టణం లోని భరత్ పెట్రోల్ పంప్ దగ్గర్లోని విద్యుత్ స్తంభాల నుండి విద్యుత్ తీగలు తెగి భూమికి అడుగు ఎత్తులో ఉండడం మరియు అక్కడున్నటువంటి కొన్ని ఇనుప వస్తువుల తగలడం ఫుట్ పాత్ కు వాటిపై పడడం చాలా ప్రమాదకరంగా ఉంది.సంబంధించిన ఏఈ గారినీ అధికారులకు తెలియజేశారు,అయినవారు నిర్లక్ష్యం చేయడం జరుగుతుంది.కరెంట్ తీగలు తెగిపడి ఉండడం వలన ఎవరికైనా ప్రమాదం సంభవించవచ్చు అని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

# ఏసీపీకి చిక్కిన.... అవినీతి తిమింగలం..

- లంచం తీసుకుంటుండగా బిచ్కుంద ఎక్సైజ్ సీఐ ను పట్టుకున్న ఏసీబీ



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి ఏప్రిల్ 17:**రెండు లక్షల రూపాయలు లంచం తీసుకుంటుండగా బిచ్కుంద ఎక్సైజ్ సీఐ ని అవినీతి నిరోధక శాఖ ఏసీబీ అధికారులు శుక్రవారం ఉదయం బాధితుడు నేరుగా ఏసీబీ అధికారులకు ఆశ్రయించారు.. ముందే వేసుకున్న ప్లాన్ మేరకు శుక్రవారం బాధితుడు ఏసీబీకి రెండు లక్షలు నగదు ఇస్తుండగా రెడ్ హ్యాండ్ గా పట్టుకున్నారు.... స్థానికంగా ఉత్కంఠ నెలకొంది.. తనిఖీలు పూర్తయిన తర్వాత పూర్తి వివరాలు వేలాడిస్తామని ఏసీబీ అధికారులు తెలిపారు..

# వెంకట్రావుపేట సర్పంచ్ సుతారి సింధూజ కాంగ్రెస్‌లో చేరిక



మన ప్రజావాణి -- పినపాక నియోజకవర్గంతేదీ: ఏప్రిల్ 17 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా గెలిచిన వెంకట్రావుపేట సర్పంచ్ సుతారి సింధూజ, శుక్రవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సింధూజకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయని తెలిపారు.సర్పంచ్ సింధూజ మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రజా పాలనలో అమలు అవుతున్న పథకాలు ఆకర్షణీయంగా ఉండటంతో పాటు, తమ గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వెల్లడించారు. పినపాక మండలంలో మొత్తం 23 సర్పంచ్ స్థానాల్లో ఇప్పటికే 17 స్థానాలు కాంగ్రెస్ ఖాతాలో ఉండటం విశేషం.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాటూరి రవీందర్, కొప్పుల రామనాథం, గంగిరెడ్డి వెంకటరెడ్డి, కొర్సా ఆనంద్, కంది విజయ్ భరత్ రెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాస రెడ్డి, సందీప్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు

# మడిపల్లి గ్రామంలో ఘనంగాఅంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో పోషణ్ పక్షోత్సవాలు కార్యక్రమం

- చిన్నారుల తల్లులకు అవగాహన సదస్సు



జమ్మికుంట, ఏప్రిల్ 17 (ప్రజావాణి):జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో శుక్రవారం రోజున అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో పోషణ్ పక్షోత్సవ' కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారుఈ సందర్భంగా గ్రామంలోని గర్భిణులు, బాలింతలు చిన్నారుల తల్లులకు పౌష్టికాహారం ఆరోగ్యంపై ప్రత్యేక అవగాహన కల్పించారు అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో విలేజ్ హెల్త్ అండ్ న్యూట్రిషన్ డే ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ డెవలప్‌మెంట్' డేను నిర్వహించారుఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారుల శారీరక మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంత అవసరమో వివరించడంతో పాటు చిన్నపిల్లలను తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించి ప్రభుత్వం అందించే సదుపాయాలను వినియోగించుకోవాలని తల్లులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మ్యాకమల్ల తిరుమల వెంకటేష్ సూపర్వైజర్ పద్మ, అంగన్‌వాడీ టీచర్లు బోగ కరుణ గంగారపు తిరుపతమ్మ, నమిండ్ల కవిత, ఏఎన్ఎం సంధ్యారాణి, ఆశా కార్యకర్త సునీత, లతతో పాటు పెద్ద సంఖ్యలో గర్భిణులు, బాలింతలు మరియు చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

# టీజీఈ జేఏసీ పిలుపుమేరకు ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పట్ల ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి




ప్రజావాణి శాయంపేట: మండలంలోని శాయంపేట మండల తాసిల్దార్ గారికి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేస్తూ వినతి పత్రాన్ని సమర్పించారు. జూన్ 2 వరకు రెండవ పిఆర్ సి అమలు చేయాలి. పెండింగ్ బిల్లులను రెండు విడతల్లో చెల్లించాలి. మే ఒకటి నుండి హెల్త్ కార్డులు అమలు చేయాలి. సిపిఎస్ రద్దు చేసి, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు తక్షణమే పాత పెన్షన్ విధానం అమలు చేయాలి.ఉద్యోగులు, ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి, భోజన విరామ సమయంలో నిరసనలు తెలియజేస్తూ గౌరవ శాయంపేట మండల రెవెన్యూ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు శ్రీ తోటరాజయుగందర్, ప్రధాన కార్యదర్శి శ్రీ సుధాకర్ రాథోడ్ ,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీ తిరునగర్ శ్రీనివాస్ , శ్రీమతి కంప సంధ్య , శ్రీమతి అంజనీ , టిఆర్టియు జిల్లా అధ్యక్షులు శ్రీ రాజ బాపురావు ,మండల విద్యాధికారి ఈ గడ్డం బిక్షపతి , గెజిటెడ్ హెడ్మాస్టర్ శ్రీమతి శ్రీలత ,శ్రీ జనార్ధన్ , శ్రీ తవటం రమేష్ , రాష్ట్ర బాధ్యులు హర్షం స్వామి ,సధాకర్ , అశోక్, ప్రవీణ్, కుమార్ స్వామి , శ్రీ శేఖర్ బాబు , శ్రీ సోంబాబు , శ్రీ సారంగపాణి శ్రీమతి రేణుక, శ్రీమతి సుజాత, శ్రీమతి లక్ష్మీబాయి ,శ్రీమతి గీత గార్లు యుటిఎఫ్ బాధ్యులు భాస్కరరావు మరియు కుమారస్వామి చంద్రయ్య , డిటిఎఫ్ బాధ్యులు మల్లయ్య , తపస్ బాధ్యులు శ్రీనివాస్ గారు ,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది ,ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గీత కార్మికుల రక్షణే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ కార్యక్రమం

- ఎక్సైజ్ శాఖ అధికారులు
- వావిలాల గ్రామ సర్పంచ్ కొండ అర్జున్





జమ్మికుంట ఏప్రిల్ 17 (ప్రజావాణి):కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో గీత కార్మికుల రక్షణే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ కార్యక్రమం ఈరోజు అత్యంత ఉత్సాహంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఎక్సైజ్ శాఖ అధికారులుపాల్గొని వావిలాల చుట్టుపక్కల గ్రామాల గీత కార్మికులకు ప్రభుత్వం మంజూరు చేసిన అత్యాధునిక రక్షణ కిట్లను అందజేశారుఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూతాటి చెట్లు ఎక్కే సమయంలో ప్రమాదాల బారిన పడకుండా ఈ కిట్లు కార్మికులకు రక్షణ కవచంలా పనిచేస్తాయని ప్రతి ఒక్కరూ వీటిని విధిగా ఉపయోగించాలనిసూచించారుగ్రామ సర్పంచ్ కొండ అర్జున్ మాట్లాడుతూ గీత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఇటువంటి చర్యలు అభినందనీయమని పేర్కొన్నారు గ్రామ గీత కార్మికులందరూ ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారుఈ కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం పెద్దలు ప్రజా ప్రతినిధులు ఎక్సైజ్ శాఖ సిబ్బంది పెద్ద సంఖ్యలో గీత కార్మికులు పాల్గొన్నారు.

# రహదారి ప్రమాదాల నివారణలో ప్రజల భాగస్వామ్యం అవసరం

- ప్రజలు నిత్యం సైబర్, రహదారి ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి
- తెలంగాణ రాష్ట్ర ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి
- రహదారుల ప్రమాదాల నివారణకు అవగాహన కీలకం
- భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్









భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (ఏప్రిల్ 17): ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న రహదారుల భద్రత వారోత్సవాలలో "అరైవ్ అ లైవ్" కార్యక్రమం కింద శుక్రవారం రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేటలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా, జిల్లాలో చోటుచేసుకున్న రహదారి ప్రమాదాలు, వాటి కారణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. గుడ్ సమారిటన్ విధానం, త్వరలో అమలులోకి రానున్న పీఎం అర్వత్ పథకం గురించి కూడా వివరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించి ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు.

ఈ సందర్భంగా ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు నిత్యం సైబర్ మోసాలు, రహదారి ప్రమాదాలపై అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంట్లో ఉన్నప్పుడు సైబర్ మోసాలపై, బయటకు వెళ్లినప్పుడు రహదారి ప్రమాదాలపై జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. సైబర్ మోసాల్లో డబ్బులు కోల్పోతే తిరిగి సంపాదించుకోవచ్చుగానీ, రహదారి ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతే కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయని అన్నారు. గత ఏడాది జిల్లాలో 248 మంది రహదారి ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం,హెల్మెట్ ధరించకపోవడం,సీట్ బెల్ట్ ఉపయోగించక పోవడం వంటి కారణాలు ప్రమాదాలకు ప్రధాన కారణాలని చెప్పారు. గ్రామస్థాయిలో గ్రామసభల ద్వారా రహదారి భద్రతపై తీర్మానాలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం గ్రీన్ ఫీల్డ్ హైవేలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు వంటి చర్యలు చేపడుతోందని తెలిపారు. ప్రజలు కూడా తమ వంతు బాధ్యతగా రహదారి భద్రతను పాటించాలని పిలుపునిచ్చారు. ఈ ఏడాది ప్రమాదాలను తగ్గించే దిశగా కృషి చేయాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ "రహదారి ప్రమాదాల నివారణకు అవగాహన అత్యంత ముఖ్యమైనది. 'అరైవ్ అ లైవ్' కార్యక్రమం ద్వారా జిల్లాలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. ముఖ్యంగా విద్యార్థులు, యువత ముందుకు వచ్చి సమాజంలో రహదారి భద్రతపై చైతన్యం కల్పించాలి. జిల్లాలో కేటీపీఎస్, బీటీపీఎస్, సింగరేణి వంటి పరిశ్రమల కారణంగా భారీ వాహనాల రాకపోకలు అధికంగా ఉండటంతో ప్రమాదాల అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని ఇప్పటికే 38 బ్లాక్ స్పాట్లను గుర్తించి, అక్కడ ప్రత్యేక చర్యలు చేపడుతున్నాము. ప్రమాదం జరిగిన వెంటనే బాధితులకు తక్షణ వైద్యసహాయం అందేలా అంబులెన్స్ సేవలను బలోపేతం చేస్తున్నాము. అలాగే సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ట్రాఫిక్ నియంత్రణను మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నాము. ప్రజలు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు. హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం, వేగ పరిమితులు పాటించడం వంటి అంశాలను ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలి. రహదారి భద్రతను ప్రభుత్వంతో పాటు ప్రజలు కూడా తమ బాధ్యతగా భావించి సహకరించాలి."జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ రహదారి ప్రమాదాల నివారణలో పోలీస్ శాఖతో పాటు మున్సిపల్, వైద్య, రవాణా తదితర శాఖల సమన్వయం కీలకమని అన్నారు. దేశవ్యాప్తంగా ప్రతి రోజు సుమారు 500 మందికి పైగా రహదారి ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ ధరించకపోవడం, సీట్ బెల్ట్ వినియోగించకపోవడం, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం వంటి కారణాలతో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రజలు తమ హక్కులతో పాటు బాధ్యతలను గుర్తించి రహదారి భద్రతకు సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం రహదారి భద్రతపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అలాగే కొంతమందికి డ్రైవింగ్ లైసెన్సులు అందించారు. పూసుకుంట గిరిజన కొండరెడ్డి సమాజానికి చెందిన వారికి హెల్మెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి, మార్కెట్ కమిటీ చైర్మన్, పాల్వంచ డిఎస్పి సతీష్, తాసిల్దార్ రామ్ నరేష్, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, పోలీస్ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్.సి.యు కార్మికుల ప్రధాన సమస్యలు పరిష్కరించాలి

- నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన హెచ్.సి.యు కాంట్రాక్టు ఉద్యోగులు



శేరిలింగంపల్లి,ఏప్రిల్ 17(మన సమగ్ర ప్రజావాణి):- హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ యజమాన్యం కాంట్రాక్టు ఉద్యోగులపై చూపుతున్న విధానం కరెక్ట్ కాదని బిఎంఎస్ యుఓహెచ్ శుక్రవారం నల్ల బ్యాడ్జీలు పెట్టుకుని నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అవుట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాల్సిందిగా కోరుతూ నుండి బ్లాక్ బాడ్జెస్ తో తమ నిరసన తెలిపామని అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ యజమాన్యం వేధింపులకు నిరసనగా ఈ నిరసన కార్యక్రమం ఉంటుందని వెల్లడించారు.మా డిమాండ్లు పరిష్కరించని ఎడల భవిష్యత్తులో మరింత ఉధృతంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని,యూనివర్సిటీ యజమాన్యం ఇప్పటికైనా తమ మొండి వైఖరిని వదిలిపెట్టి మా డిమాండ్లను పరిష్కరించాలని సవినాయంగా కోరుతున్నారు.ప్రధాన డిమాండ్లు. 1.రెగ్యులరైజేషన్ చేయాలి. 2.సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి. 3.బకాయి పడ్డ బోనస్ అంతా కూడా వెంటనే చెల్లించాలి. 4. యూనివర్సిటీలో కాంట్రాక్ట్ దళారీ వ్యవస్థ రద్దు చేయాలి. 5.అందరికీ ఒకే రకమైన అటెండెన్స్ విధానాన్ని పెట్టాలి. 6.గ్రూప్ ఇన్సూరెన్స్ పాలసీ అవుట్సోర్సింగ్ కార్మికులకు అమలు చేయాలి. 7.గ్రాట్యూటీ నీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఎంఎస్ యుఓహెచ్ యూనియన్ నాయకులు,ప్రెసిడెంట్ కెవి.రాధా కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ జె జితేందర్,డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బి.శ్రీను,సెక్రెటరీ ఎల్ సుష్మా ,ఆర్గనైజేషన్ సెక్రెటరీస్ ఎస్ జగన్నాధ రావు,ఏ.ప్రశాంత్,బి శేఖర్,ఫైనాన్స్ సెక్రెటరీ ఎం చంద్రశేఖర్ చారీ,ఆఫీస్ సెక్రెటరీ జి ప్రవీణ్ ,కమిటీ సభ్యులు,బి. గణేష్ ,బి.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల సాధనకై ఉద్యోగుల గర్జన

- నల్ల బ్యాడ్జీలతో నిరసన, తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ
- పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్







చెన్నారావుపేట ఏప్రిల్ 17 ప్రజావాణి :తమ దీర్ఘకాలిక డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చెన్నారావుపేట మండలంలోని వివిధ శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఉద్యమ బాట పట్టారు. శుక్రవారం మండల కేంద్రంలో ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పాలనా అధికారులు వీఆర్వోలు, రెవెన్యూ మరియు ఎంపీడీవో కార్యాలయ ఉద్యోగులు అందరూ ఏకమై భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు.

హోరెత్తిన నినాదాలు.. భారీ ర్యాలీ:

తమ సమస్యల పట్ల ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని మండిపడుతూ, ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. మండల విద్యా వనరుల కేంద్రం ఎంఆర్ సి నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. పీఆర్సీ రిపోర్టును వెంటనే తెప్పించి, నూతన వేతన సవరణను అమలు చేయాలి.ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలి.ఉద్యోగులు, పెన్షనర్లకు నగదు రహిత వైద్యం కోసం హెల్త్ కార్డులు మంజూరు చేయాలి. 2004 తర్వాత నియామకమైన ఉద్యోగులకు శాపంగా మారిన కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ సిపిఎస్(జూూ)ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని (రూూ) ఓ పి ఎస్ పునరుద్ధరించాలి.పెట్టుబడుల పెన్షన్.. బతుకంతా టెన్షన్ అన్నట్లుగా సీపీఎస్ విధానం తయారైంది. దీన్ని తక్షణమే రద్దు చేయాలి. అని ఉద్యోగ సంఘాల నేతలు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీఆర్టీయూ టీఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు సురేందర్ గౌడ్, భానోతు వెంకన్న, డీటీఎఫ్ నేతలు భద్రయ్య, ఉమా శంకర్, యూటీఎఫ్ నేతలు పత్తి నరసింహ రెడ్డి, టీవీ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు వికాస్, పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం నాయకులు నరేందర్, శ్రీనివాస్, గురుమూర్తి, రెవెన్యూ శాఖ ఉద్యోగులు రషీద్, అంకుష్, బిక్షపతి, మమత, అంజద్ ఖాన్, రాజేందర్, సామ్రాట్, రాజు, గ్రామ పాలన అధికారులు, విద్యాధికారి పాపమ్మ, అవినాష్, లక్ష్మి, పరుపాటి సుధాకర్ రెడ్డి, హరిపోలేపల్లి రవి, అనిల్, మారి రాజు, ప్రభాకర్ రావు, తగరం యాకయ్య, అజ్మీర స్వామి, బోడ రాజు, రత్నసిందూర్, సుదర్శన చారి, వెంకటేశ్వర్లు, రాజు, పరమేశ్వర్, బొమ్మెర సతీష్, సుష్మ, పద్మ, రజిత తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కౌన్సిలర్ ఒగ్గు రమేష్ ను పరామర్శించి

- కనకమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన
- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ కౌన్సిలర్లు



జమ్మికుంట ఏప్రిల్ 17 ప్రజావాణి:జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 28వ వార్డు కౌన్సిలర్ ఒగ్గు రమేష్ తల్లి కనకమ్మ ఇటీవల మృతిచెందగా వారి స్వగ్రామం మడిపల్లి లో కనకమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను సందర్శించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ కౌన్సిలర్స్ పొనగంటి రాము కోలుగురి సురేష్ కోలుగురి సురంజన్.చింతల శ్రీనివాస్ పోలు బిక్షపతి పోల్నేని వేణుగోపాల్.మంద రాజేష్ కందాల రాముచింటూ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాద బాధితులను ఆదుకుంటే నగదు బహుమతి

**● అరైవ్ అలైవ్ కార్యక్రమంలో చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్ రెడ్డి.**

**చెన్నారావుపేట ఏప్రిల్ 17 ప్రజావాణి :**రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులను సకాలంలో ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడాలని చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్ రెడ్డి పేర్కొన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలో పోలీస్ సిబ్బందితో కలిసి అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు అనుసరించాల్సిన మెలకువలపై మాక్ డ్రిల్ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. మాట్లాడుతూ.. ప్రమాదం జరిగిన మొదటి గంటను గోల్డెన్ అవర్ గా పరిగణిస్తారని, ఆ సమయంలో బాధితులకు వైద్యం అందితే ప్రాణాలు నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు బాధితులకు ప్రథమ చికిత్సగా సి.పి.ఆర్ ఎలా చేయాలో



ప్రత్యక్షంగా వివరించారు. ప్రమాద బాధితులకు సహాయం చేసే వారిని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాహ్-వీర్ పథకం గురించి ఎస్.ఐ. వివరించారు. ప్రమాదంలో గాయపడిన వారిని గోల్డెన్ అవర్‌లో ఆసుపత్రికి చేర్చిన వారికి రూ.25,000 నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రం అందజేస్తారు. సహాయం చేసిన వారిని పోలీసులు ఎలాంటి వేధింపులకు గురి చేయరని, కోర్టుల చుట్టూ తిరగాల్సిన అవసరం



ఉండదని, వారి వివరాలను కూడా గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. అత్యుత్తమ సేవలు అందించిన వారికి ఏటా రూ. 1,00,000 లక్ష రూపాయలు జాతీయ అవార్డు పొందే అవకాశం ఉందన్నారు.

రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు భయపడకుండా మానవత్వంతో స్పందించి ప్రాణదాతలుగా నిలవాలని ఎస్.ఐ. కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ లక్ష్మణమూర్తి, పోలీస్ సిబ్బంది, వైద్య బృందం, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ వర్కర్లకు మొబైల్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం

**■ అంగన్వాడీ వర్కర్లకు మొబైల్ ఫోన్ల పంపిణీ గ్రామీణ సేవల్లో డిజిటల్ విప్లవానికి శ్రీకారం**
**■ మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ తో కలిసి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం**

**జమ్మికుంట ఏప్రిల్ 17 (ప్రజావాణి):**జమ్మికుంట పట్టణ మండల పరిధిలో పనిచేస్తున్న అంగన్వాడీ వర్కర్లకు మొబైల్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ తో కలిసి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి అంగన్వాడీ సిబ్బందికి మొబైల్ ఫోన్లను అందజేశారుఈ సందర్భంగా గ్రామీణ సేవల్లో డిజిటల్ మార్పుకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారుగ్రామీణ ప్రాంతాల్లో మహిళలు చిన్నారుల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తున్న అంగన్వాడీ వర్కర్లకు ఆధునిక సాంకేతిక సదుపాయాలు కల్పించడం ద్వారా వారి సేవలను మరింత వేగవంతం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే ముందువరుస సైనికులుగా అంగన్వాడీ వర్కర్ల పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు గర్భిణీ స్త్రీల ఆరోగ్య సంరక్షణ చిన్నారుల పోషణ బాలల సమగ్ర అభివృద్ధి వంటి ముఖ్య అంశాల్లో అంగన్వాడీ సిబ్బంది పోషిస్తున్న పాత్ర అమూల్యమని అన్నారు సమయపాలనతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా సేవలను మరింత సమర్థవంతంగా




అందించవచ్చని తెలిపారుఈ మొబైల్ ఫోన్ల ద్వారా అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించే సేవలకు సంబంధించిన వివరాలను వెంటనే నమోదు చేయడం, ప్రభుత్వానికి ఆన్లైన్ ద్వారా నివేదికలు పంపించడం లబ్ధిదారులతో నేరుగా సంప్రదింపులు కొనసాగించడం అత్యవసర సమాచారాన్ని వేగంగా పంచుకోవడం వంటి అనేక ప్రయోజనాలు కలుగుతాయని వివరించారు. దీంతో సేవల్లో పారదర్శకత పెరిగి నాణ్యత మరింత మెరుగుపడుతుందని అభిప్రాయపడ్డారుప్రభుత్వం డిజిటల్ విధానాలకు ప్రాధాన్యత ఇస్తూ గ్రామీణ స్థాయిలో సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరించేందుకు కృషి చేస్తోందని ఈ మొబైల్ ఫోన్ల పంపిణీ ఆ దిశలో ఒక కీలక అడుగని తెలిపారుభవిష్యత్తులో అంగన్వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేసే దిశగా మరిన్ని సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారుఅంగన్వాడీ వర్కర్లు ఈ సదుపాయాన్ని సద్వినియోగం





చేసుకుని సమయపాలన పాటిస్తూ ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని సూచించారు డిజిటల్ సౌకర్యాల ద్వారా ప్రభుత్వ పథకాలు సకాలంలో లబ్ధిదారులకు చేరవేయడంలో ఇది ఎంతో దోహదం చేస్తుందని వారు అభిప్రాయపడ్డారుఈకార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు సూపర్వైజర్లు ప్రజాప్రతినిధులు అంగన్వాడీ వర్కర్లు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మణుగూరు ఆసుపత్రిలో హెచ్‌డీఎస్ సమీక్ష

**● వైద్య సేవలపై ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రశంసలు**

**మన ప్రజావాణి -- పినపాక నియోజకవర్గం తేదీ: ఏప్రిల్ 17:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్‌డీఎస్ (హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ) సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై ఆసుపత్రి పనితీరును సమీక్షించారు. సమావేశం లో ఆసుపత్రి అందిస్తున్న వైద్య సేవలు, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలు, మౌలిక వసతులు, సిబ్బంది పనితీరు తదితర అంశాలపై సవివరంగా చర్చించారు. ఆసుపత్రి నిర్వహణలో ఉన్న బలాబలాలను విశ్లేషిస్తూ, సేవల మెరుగుదలపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఆసుపత్రి సిబ్బంది ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో చూపుతున్న కృషి ప్రశంసనీయమని అన్నారు.




భవిష్యత్తులో ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించేందుకు తాను కట్టుబడి ఉన్నానని, ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డా. ఎం. గౌరీ




ప్రసాద్, ఎంఆర్ఓ నరేష్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, లంక మల్లారం సర్పంచ్ పూణెం రమేష్, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, కోర్స ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌ను చెత్త కుప్పగా మార్చే కుట్రను అడ్డుకుంటాం అంటున్న ఎమ్మెల్యే

**● డంపింగ్ యార్డ్‌పై నేను రాజీ పడకపోతే సీబీసీఐడీ కేసులతో జైలుకు పంపిస్తామనే బెదిరింపులు వచ్చినాయి ప్రజల కోసం నా పోరాటం ఆగదు**
**● డంపింగ్ యార్డ్ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**జమ్మికుంట ఏప్రిల్ 17 ప్రజావాణి:**హుజురాబాద్‌లో నాలుగు జిల్లాల చెత్తను తరలించి డంపింగ్ యార్డ్ నిర్మించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఈరోజు నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ, ఈ నిర్ణయం ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే చర్య అని మండిపడ్డారుప్రజల ఆరోగ్యంతో ప్రభుత్వం ఆటలు ఆడుతోందిడంపింగ్ యార్డ్ వల్ల గాలి, నీరు, భూమి తీవ్రంగా కాలుష్యానికి గురై ప్రజల జీవితం దెబ్బతింటుందని తెలిపారు. వ్యవసాయం నాశనం అవుతుందని, తాగునీరు కలుషితం అవుతుందని రోగాలు పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారుప్రజల అభిప్రాయం లేకుండా తీసుకున్న నిర్ణయం వెంటనే రద్దు చేయాలిప్రజల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోకుండా తీసుకున్న ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు హుజురాబాద్ ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారే ఈ ప్రాజెక్ట్‌ను అక్కడ ఏర్పాటు చేయడం దురదృష్టకరమనివిమర్శించారుకేసులు పెట్టినా నా పోరాటం ఆగదుడంపింగ్ యార్డ్ అంశంపై నేను ఎలాంటి రాజీకి రానని స్పష్టంగా చెప్పిన నేపథ్యంలో, నాపై తప్పుడు కేసులు నమోదు చేసి, సీబీసీఐడీ కేసులతో జైలుకు పంపిస్తామని బెదిరింపులు





వస్తున్నాయి. ప్రజల ఆరోగ్యం, హక్కుల కోసం పోరాటం చేస్తున్న నన్ను భయపెట్టే ప్రయత్నాలు ఎంత జరిగినా, నేను వెనక్కి తగ్గేదేలేదు ఎన్ని అక్రమ కేసులు పెట్టినా తాను భయపడబోనని స్పష్టం చేశారునా ప్రాణం పోయే వరకు అయినా సరే, డంపింగ్ యార్డ్ రద్దు అయ్యే వరకు పోరాటం కొనసాగుతుంది” అని కౌశిక్ రెడ్డి ప్రకటించారు బండి సంజయ్, ఈటల రాజేందర్ మౌనంపై ప్రశ్నలుఈ అంశంపై కరీంనగర్ ఎంపీ బండి సంజయ్, అలాగే ఇరవై ఏళ్లుగా ప్రజాప్రతినిధిగా ఉన్న ఈటల రాజేందర్ ఎందుకు స్పందించట్లేదని ప్రశ్నించారులక్షల మందితో బహిరంగ సభ పెడితే ప్రభుత్వం వెనక్కి తగ్గాల్సిందేప్రజలందరూ ఒకే వేదికపైకి వచ్చి డంపింగ్ యార్డ్ వద్దు” అని చెప్పాలని పిలుపునిచ్చారునకిలీ ప్రేమరాజకీయనాటకాలుబయటపడతాయిఇలాంటి కీలక అంశంపై స్పందించకుండా ఉండటం ప్రజలపై నకిలీ ప్రేమ చూపడమేనని విమర్శించారు. ప్రజలు ఈ విషయాలను గమనించి తగిన తీర్పుఇస్తారనిహెచ్చరించారుబండి సంజయ్ఈటల రాజేందర్‌కు పిలుపుఇప్పటికైనా పక్కకు తప్పుకోకుండా ప్రజల ఉద్యమంలోభాగస్వాములు కావాలని కోరారు22న పాదయాత్ర ప్రజా ఉద్యమానికి శ్రీకారండంపింగ్ యార్డ్ రద్దే లక్ష్యంగా ఈ నెల 22వ తేదీన పాదయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు ఈ పాదయాత్రను ప్రజా ఉద్యమంగా మార్చి మరింత ఉధృతంగా కొనసాగిస్తామని చెప్పారురద్దు అయ్యేవరకుఉద్యమం ఆగదు డంపింగ్ యార్డ్ ప్రతిపాదన పూర్తిగా రద్దు అయ్యే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు ప్రెస్ మీట్‌లో పాల్గొన్న వారుమాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వరరావు గందె శ్రీనివాస్ కేడీసీసీ వైస్ చైర్మన్ పింగిల్ రమేష్ తక్కళ్లపల్లి సత్యనారాయణరావు తిరుపతి రావు చుక్కా రంజిత్ మాజీ ఎంపీపీ సురేందర్ రెడ్డి కౌన్సిలర్ రవీందర్ రావు బచ్చు శివశంకర్ పోడేటి రామస్వామి,తదితరులు పాల్గొన్నారు

# ఉద్యమకారుల సదస్సును విజయవంతం చేయండి

**● ఈనెల 18న ఛలో హైదరాబాద్**
**● సభావేదిక మర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్, తార్నాక, హైదరాబాద్**



**చెన్నారావుపేట ఏప్రిల్ 17 (ప్రజావాణి) :**ఈనెల 18న హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర స్థాయి సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడుఉప్పునూతల లింగమూర్తి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడాతూ.. సభావేదిక మర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్, తార్నాక, హైదరాబాద్ అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలనీ ఈ సందర్భంగా లింగమూర్తి మాట్లాడుతూ.. స్వరాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సుకు మండలంలోని ఉద్యమకారులు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా ఉమ్మడి వర్కింగ్ ప్రెసిడెంట్ కౌడగాని రాజీరు, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లాడి వీరారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మేడిది లక్ష్మణ్, నాయకులు శంకర్ రాజు, మల్లేష్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ ఉద్యోగుల గళం.. నల్లబ్యాడ్జీలతో నిరసన!

**చెన్నారావుపేట ఏప్రిల్ 17 ప్రజావాణి :**ఉద్యోగ సమస్యల పరిష్కారం కోరుతూ తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ టీజీఈజెఏసి ఇచ్చిన పిలుపు చెన్నారావుపేట మండలంలో మార్మోగింది. శుక్రవారం మండల రెవెన్యూ కార్యాలయం వద్ద ఉద్యోగులు వినూత్న రీతిలో తమ నిరసనను చాటారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు విధుల్లో ఉంటూనే పోరాట బాట పట్టారు.



నల్లబ్యాడ్జీలతో విధులకు...

మండలంలోని రెవెన్యూ ఉద్యోగులందరూ ఉదయాన్నే నల్లబ్యాడ్జీలు ధరించి కార్యాలయానికి చేరుకున్నారు. నిరసన తెలుపుతూనే ప్రజలకు సేవలందించి తమ నిబద్ధతను చాటుకున్నారు. అనంతరం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో కార్యాలయ ప్రాంగణంలో పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. జూన్ 2వ తేదీలోపు పీఆర్సీ అమలు చేయాలనీ,సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని ఓ పి ఎస్ పునరుద్ధరించాలి. పెండింగ్‌లో ఉన్న డీఏ బిల్లులను తక్షణమే విడుదల చేయాలి. హెల్త్ కార్డులు, రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాలనీ అన్నారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మండల తహసీల్దార్‌కు అందజేశారు. హక్కుల సాధన కోసం చేపట్టిన ఈ పోరాటంలో ప్రతి ఉద్యోగి భాగస్వామి కావాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ శాఖ సిబ్బంది మరియు టీజీఈ జెఏసి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

**● డి ఆర్ డి ఏ అడిషనల్ పిడి సుధీర్**





**రాయపోల్ ఏప్రిల్17( ప్రజావాణి ):** కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని సిద్దిపేట జిల్లా ఏపీ డి సుదీర్ బాబు అన్నారు. శుక్రవారం రాయపోల్ మండల మహిళా సమైక్య భవనంలో నిర్వహించిన ఉద్యమ ఆధార్, ఐకెపి కొనుగోలు శిక్షణ కు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే వారి కుటుంబాలు బాగుపడతాయన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ప్రభుత్వ పథకాలను స్వయం సహాయక సంఘ సభ్యులు సద్వినియోగం చేసుకునే విధంగా చూడాలని అన్నారు. అనంతరం ఉద్యమ ఆధార్ ప్రతి మహిళ చేయించుకునే విధంగా చూడాలని అన్నారు. ఉద్యమ ఆధార ద్వారా మహిళలకు బ్యాంకు ద్వారా సూక్ష్మ రుణాలు పొందడానికి ఉపయోగపడతాయని తెలిపారు. వచ్చే యాసంగి కొనుగోలు కేంద్రాలను పటిష్టంగా నిర్వహించాలని గ్రామ సంఘం అధ్యక్షురాలకు వివోఏలకు సూచించారు. కొనుగోలు కేంద్రంలో ప్రతి రైతు తమ పండించిన పంటను తప్పనిసరిగా జల్లిపోసి విధంగా చూడాలన్నారు. వ్యవసాయ అధికారుల సమన్వయంతో ఎంతో కొనుగోలు కేంద్రం సజావుగా కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎం, విద్యాసాగర్ఏపీ యాదగిరి, ఎమ్మెస్ ఎం ఈ మేనేజర్ శిరీష, అసిస్టెంట్ మేనేజర్ రాజు,సీసీలు నాగరాజు, కుమారస్వామి, మండల సమాఖ్య అధ్యక్షురాలు కవిత, కార్యదర్శి సౌందర్య, గ్రామ సంఘ అధ్యక్షురాలు, వివోఏలు, అకౌంటెంట్, ఆపరేటర్లు, ఏ ఈ ఓ లు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను కోల్పోయిన అనాథలకు బాసట

**● రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేసిన సర్పంచ్ కంది శ్వేత-కృష్ణచైతన్య రెడ్డి, ఉప్పరపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు.**

**చెన్నారావుపేట ఏప్రిల్ 17 (ప్రజావాణి) :**మండలం లోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కుక్కల సింధు, రమ్య అనే చిన్నారుల పరిస్థితి చూసి మనసు చలించిన పలువురు దాతలు వారికి అండగా నిలిచారు. గతంలో తల్లిని, ఇప్పుడు తండ్రిని కోల్పోయి అనాథలుగా మారిన ఈ పిల్లల దీనగాథను తెలుసుకున్న చెన్నారావుపేట సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కంది శ్వేత-కృష్ణచైతన్య రెడ్డి దంపతులు మానవత్వాన్ని చాటుకున్నారు. తమ వంతు సహాయంగా చిన్నారుల చదువు, ఇతర అవసరాల నిమిత్తం రూ. 5,000 నగదును అందజేశారు. సర్పంచ్ దంపతులతో పాటు ఉప్పరపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సైతం స్పందించి మరో రూ. 5,000 ఆర్థిక సాయాన్ని చిన్నారులకు అందజేశారు. కష్టకాలంలో అండగా నిలిచిన దాతలకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంది రవి చైతన్య రెడ్డి, ఉప్పరపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వట్టె తిరుపతిరెడ్డి, సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ బల్గూరి నరేందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పెరుమండ్ల మల్లారెడ్డి పాల్గొన్నారు. మరియు వట్టే శ్రీనివాస్ రెడ్డి, సమ్మెట బిక్షపతి, కుక్కల సాంబయ్య, పెండ్లి ప్రభాకర్, రాహిమోద్దీన్, కాసాని రాజు, పోగుల అశోక్, కాసాని సతీష్, వల్లెపు మహేందర్ రెడ్డి, పెరుమండ్ల సుదర్శన్ రెడ్డి, ఉప్పరపల్లి సర్పంచ్ అభ్యర్థి మేడిపల్లి అశోక్, ఉప్పునూతల రాజు, గూగులోత్ నాని, సీనియర్ పాత్రికేయులు మన్నెం వీరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



శనివారం, ఏప్రిల్ 18, 2026 | మన ప్రజావాణి తెలుగు డైలీ | 8

## అల్పాహారం పథకం అమలుకు ముందే మౌలిక ఏర్పాట్లు చేయాలి: ఏఐటీయూసీ

● బిల్లులు, వేతనాలు సకాలంలో చెల్లించకపోతే సమ్మెకు సిద్ధం



**ప్రజావాణి పెద్దపల్లి, ఏప్రిల్ 17:**ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చే విద్యా సంవత్సరం నుంచి అల్పాహారం, పాలు అందించే నిర్ణయం స్వాగతించదగ్గదే అయినప్పటికీ, పథకం విజయవంతం కావాలంటే ముందస్తు ఏర్పాట్లు తప్పనిసరిగా చేయాలని ఏఐటీయూసీ తెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పూసాల రమేష్ అన్నారు.మధ్యాహ్న భోజన కార్మికులకు గౌరవ వేతనం పెంచడంతో పాటు, పాలు, అల్పాహారం, మధ్యాహ్న భోజనానికి సంబంధించిన నిత్యావసర వస్తువులు, వంట సామగ్రి పాఠశాలలు ప్రారంభానికి ముందే సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.పాత విధానంలో మాదిరిగా తక్కువ మొత్తాలు కేటాయించడం, బిల్లులను 6--7 నెలలకొకసారి చెల్లించడం వంటి పరిస్థితులు కొనసాగితే ఈ పథకం విఫలమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో అల్పాహారం బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు.అల్పాహారం, పాలు, మధ్యాహ్న భోజన కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలంటే అంగన్‌వాడీ కేంద్రాల మాదిరిగా పూర్తి సరఫరా వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. కార్మికులకు కనీసం రూ.17,000 గౌరవ వేతనం కల్పించాలని కోరారు.లేకపోతే పాఠశాలలు ప్రారంభమైన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు దిగాల్సి వస్తుందని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు.ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ పాఠశాలలకంటే మెరుగైన బోధన ఉంటుందని ప్రభుత్వం చెబుతున్న నేపథ్యంలో, గత రెండు సంవత్సరాల్లో విద్యా ఫలితాలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రాథమిక విద్యను పూర్తిగా ప్రభుత్వ పాఠశాలల్లోనే అందించేలా చర్యలు తీసుకోవాలని, అన్ని వర్గాల పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదివేలా విధాన నిర్ణయాలు చేయాలని సూచించారు.ఉన్నత విద్యలో కూడా ప్రభుత్వ కళాశాలల్లో చేరికలు తగ్గుతున్న పరిస్థితిపై ప్రభుత్వం సమీక్ష చేసి, విద్యా వ్యవస్థలో సమగ్ర సంస్కరణలు చేపట్టాలని కోరారు.

## దాహాన్ని తీర్చటం మానవత్వానికి మొదటి అడుగు

● అడవిదేవులపల్లి సర్పంచ్ కూరాకుల చిన్న రమయ్య





**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఏప్రిల్ 17:**దాహాన్ని తీర్చటం మానవత్వానికి మొదటి అడుగు ఈరోజు అడవిదేవులపల్లి బస్టాండ్ సెంటర్లో అడవిదేవులపల్లి సర్పంచ్ కూరాకుల చిన్నరామయ్య ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడవిదేవులపల్లి ఎస్సై శేఖర్ మరియు కూరాకుల చిన్న రామయ్య ఈరోజు ఈ చలివేంద్రాన్ని ప్రారంభించారు పెరుగుతున్న ఎండలు దృష్టిలో ఉంచుకొని ప్రజలకు తాగునీరు అందించాలని ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని అడవిదేవులపల్లి సర్పంచ్ కూరాకుల చిన్నరామయ్య తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి దుర్గయ్య ఉప సర్పంచ్ బిళ్ళ కంటి రేణుక నరసింహారావు మరియు వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## డీలిమిటేషన్ పై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలు మానుకోవాలి నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టు



**ఏప్రిల్ 17 (ప్రజావాణి).** భారతదేశంలోని 2029 లో లోకసభ, ఎన్నికలలో డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకి ఎటువంటి ఇబ్బంది ఉండదని, బి లిమిటేషన్ వల్ల లోకసభలో ఆంధ్రప్రదేశ్ కి 28 సీట్లు ఉండగా బిల్లు పార్లమెంటులో ఆమోదం తర్వాత 38 సీట్లు పెరుగుతాయని, తెలంగాణలో 17 సీట్లున్న కాంగ్రెస్ 26 సీట్లుకి పెరుగుతుందని, తమిళనాడులో 49 సీట్ల నుండి 59 సీట్లు వరకు పెరుగుతాయని శ్రీశైలం మండల ఉపాధ్యక్షుడు సోమిశెట్టి మల్లికార్జున పేర్కొన్నారు, కాంగ్రెస్ మరియు విపక్షాలు రాజకీయంగా బురద చల్లడం తప్ప ప్రజలను తప్పుదారి పట్టించే విధంగా మాట్లాడుతుండటం వారి యొక్క అనైతికత బయట పడుతుందని, దేశంలో చిన్న రాష్ట్రాలకు కానీ పెద్ద రాష్ట్రాలకు కానీ డీ లిమిటేషన్ వల్ల సీట్లు పెరుగుతాయి కాని, తగ్గవని దేశ ప్రజలు కాంగ్రెస్, మరియు విపక్షాలు గుడ్డిగా వ్యతిరేకించడం తప్ప దేశ అభివృద్ధికి సంబంధించిన బిల్లులకు ఆమోదం తెలపకుండా ఉండటం వారికి ఆనవాయితీగా మారిందని, శ్రీశైలం మండల ఉపాధ్యక్షుడు సోమిశెట్టి మల్లికార్జున ఎద్దేవా చేశారు,

## బోడుప్పల్ అంబేద్కర్ నగర్లో పర్యటించిన డిప్యూటీ కమిషనర్ శైలజ

● దోమల బెడద, డ్రైనేజీ, మంచినీటి సమస్యలు పరిష్కరించాలని ప్రజల విజ్ఞప్తి

● ప్రజా సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశం








**మేడిపల్లి ఏప్రిల్ 17, (మన ప్రజావాణి)** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని అంబేద్కర్ నగర్ కాలనీలో 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ కమిషనర్ శైలజ సంబంధిత అధికారులతో కలిసి పర్యటించారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా దోమల బెడద, డ్రైనేజీ సమస్యలు,మంచినీటి కొరత వంటి సమస్యలను ప్రజలు వివరించారు.సానుకూలంగా స్పందించిన డిప్యూటీ కమిషనర్ దోమల నివారణకు కాలనీలలో దోమల పొగ స్ప్రే చేయాలని,మంచినీటి కొరత లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,డ్రైనేజ్ సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నగర్ కాలనీ అధ్యక్షుడు ఉరాటి మహేష్,నరేష్, భాస్కర్,జగదీష్,శివ, మున్సిపల్ అధికారులు,కాలనీ అసోసియేషన్ సభ్యులు,కాలనీవాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ధర్నా:

● నల్ల బ్యాడ్జీలతో నిరసన

● పీఆర్సీ, డీఏ, పెండింగ్ బిల్లులు, ఓ పీఎస్ అమలు చేయాలని డిమాండ్







**ప్రజావాణి పెద్దపల్లి, ఏప్రిల్ 17:**తెలంగాణ రాష్ట్ర కేంద్ర జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్, కార్మిక సంఘాల సమస్యల పరిష్కారానికి కార్యాచరణలో భాగంగా శుక్రవారం పెద్దపల్లి జిల్లాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. భోజన విరామ సమయంలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నాలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఉద్యోగులకు రావాల్సిన పీఆర్సీ నివేదికను వెంటనే విడుదల చేసి జూన్ 2లోగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్ డీఏలు, బిల్లులను తక్షణమే చెల్లించాలని కోరారు.నగదు రహిత ఆరోగ్య భద్రత పథకాన్ని మే 1 నుండి ఎలాంటి పరిమితులు లేకుండా అందరికీ వర్తింపజేయాలని, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఉద్యోగ సంఘాల జేఏసీ ఛైర్మన్, టీఎన్జీఓ అధ్యక్షుడు బొంకూరి శంకర్ మాట్లాడుతూ ఉద్యోగుల దీర్ఘకాల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర జేఏసీ చేపట్టిన ఈ ధర్నాకు జిల్లాలో విస్తృత స్పందన రావడం సంతోషకరమన్నారు. అన్ని సంఘాలు ఒక్కతాటిపైకి వచ్చి పోరాడితే సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని తెలిపారు. ఈ నాలుగు ప్రధాన డిమాండ్లతో ప్రారంభమైన ఈ ఉద్యమం ఉద్యోగుల అన్ని సమస్యలు పరిష్కారం అయ్యే వరకు కొనసాగుతుందని స్పష్టం చేశారు. జేఏసీ పిలుపునకు భవిష్యత్తులో కూడా ఉద్యోగులు ఐక్యంగా స్పందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జేఏసీ సెక్రటరీ జనరల్ తూము రవీందర్, టీజీఓ సంఘ నాయకులు, టీఎన్జీఓ సంఘ ప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాలు, పెన్షనర్ సంఘాల నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## సెస్ విలీనంపై చైర్మన్ చిక్కాల రామారావు ఆగ్రహం

■ ఎలాంటి సమాచారం లేకుండా ఎన్పీడీసీఎల్ హడావుడిగా సంస్థను స్వాధీనం

■ ప్రభుత్వ బకాయిలే ప్రధాన సమస్య.

■ తప్పు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం.

■ లాభాల్లో నడిచే సంస్థను నష్టాలకు నెట్టారు.

■ మీడియా సమావేశంలో చిక్కాల రామారావు ఆవేదన.





**రాజన్న సిరిసిల్ల /ప్రజావాణి :**ఏప్రిల్ 1వ తేదీన ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా విజిలెన్స్ పోలీసుల ఆధ్వర్యంలో హడావుడిగా సెస్ సంస్థను ఎన్పీడీసీఎల్ విలీనం చేసుకుందని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు తెలిపారు.సెస్ కార్యాలయం లో చైర్మన్ చిక్కాల రామారావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...జీవో నెంబర్ 6, 7 ప్రతులు కూడా మాకు అందించలేదని, ప్రశ్నిస్తే సున్నితంగా తిరస్కరించారని అన్నారు.

8 మంది ఫిర్యాదుతో 3 లక్షల వినియోగదారుల సంస్థపై చర్యలా? సంస్థ పరిధిలో 3 లక్షల 51 వేల కనెక్షన్లు ఉండగా, అందులో 3 లక్షల 10 వేల మంది వినియోగదారులు ఉన్నారని తెలిపారు. కేవలం 8 మంది ఫిర్యాదు చేస్తే మొత్తం సంస్థను అదుపులోకి తీసుకోవడం బాధాకరమని పేర్కొన్నారు.

**రాజకీయ అండదండలతోనే కుట్ర జరిగిందని ఆరోపణ**

నిబంధనలు పాటించకుండా ఎన్పీడీసీఎల్ చర్యలు చేపట్టిందని, కొందరు రాజకీయ నాయకుల అండదండలతోనే ఈ కుట్ర జరిగిందని ఆరోపించారు. పాలకవర్గం ఎలాంటి తప్పులు చేసిందో నిరూపించాలని, ఎలాంటి శిక్షలకైనా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

**2010లోనే క్లీన్ చీట్ వచ్చిందని వెల్లడి**

సెస్‌లో అవినీతి 2007 నుంచి 2010 వరకు జరిగిందని చెబుతూ చర్యలు తీసుకున్నారని, 2010లో 51 ఎంక్వయిరీ జరగగా క్లీన్ చీట్ వచ్చిందన్నారు. అప్పటి వరకు జరిగిన అవినీతిపై ఇప్పటివరకు విజిలెన్స్ ఎలాంటి తుది నివేదిక ఇవ్వలేదని తెలిపారు.

లాభాల్లో నడిచే సంస్థను నష్టాల్లోకి నెట్టారు

రూ.3 కోట్ల 8 లక్షల 97 వేల 350 విలువైన వర్క్ ఆర్డర్లు క్లోజ్ కాలేదని, 13 మంది ఉద్యోగులపై బాధ్యతలు మోపారని అన్నారు. లాభాల్లో నడిచే సంస్థను ఎన్పీడీసీఎల్ నష్టాల్లోకి నెట్టిందని ఆరోపించారు.

**ప్రభుత్వ బకాయిలే ప్రధాన సమస్య**

ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు రూ.787 కోట్లు ఉన్నాయని, వినియోగదారుల నుంచి రావాల్సింది రూ.200 కోట్లు మాత్రమేనన్నారు. సరైన సమయంలో ప్రభుత్వం బకాయిలు చెల్లిస్తే సంస్థ సజావుగా నడుస్తుందని పేర్కొన్నారు.

తప్పు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం

ఎన్పీడీసీఎల్‌కు రూ.687 కోట్లు విద్యుత్ కొనుగోలు బకాయిలు చెల్లించాల్సి ఉందని తెలిపారు. తమ తప్పు నిరూపిస్తే రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నానని, మళ్లీ సంస్థను యథావిధిగా అప్పగిస్తే కూడా రాజీనామా చేయడానికి వెనుకాడనని చిక్కాల రామారావు స్పష్టం చేశారు.

## జాతీయ స్థాయి అవార్డు అందుకున్న మిలీనియం స్కూల్స్

● మిలీనియంస్కూల్ మరో ముఖ్యమైన మైలురాయిని సాధించింది




**జమ్మికుంట ఏప్రిల్ 17 (ప్రజావాణి):**( పసిద్ధ విద్యా సంస్థ అయిన లీడ్ నిర్వహించిన సికాష్ అవార్డ్ లో భాగంగా, సంస్థ రూపొందించిన కరికులం ఆధారంగా దేశంలోని అనేక పాఠశాలలను సమీక్షించి ఆ కరికులాన్ని అత్యుత్తమంగా అమలు చేసిన స్కూళ్లను ఎంపిక చేసి ఈ అవార్డులను అందజేస్తారుఈ క్రమంలో మిలీనియం స్కూల్.జాతీయ స్థాయిలో విశిష్ట ప్రతిభ కనబరిచి ఈశిక్ష అవార్డును సొంతం చేసుకుందిఈ అవార్డుల ప్రదాన కార్యక్రమం నోవలేట్ హైదరాబాద్ కన్వెన్షన్ సెంటర్ ఘనంగా నిర్వహిం చబడింది. ఈ వేడుకలో మిలీనియం స్కూల్ చైర్మన్ ముసిపట్ల తిరుపతిరెడ్డి అవార్డును స్వీకరించారుఈ సందర్భంగా మాట్లాడిన చైర్మన్ ఈ విజయానికి ప్రధాన కారణం స్కూల్స్ ప్రిన్సిపాల్స్, టీచర్లు, సిబ్బంది విద్యార్థుల కృషి అని తెలిపారుప్రతి ఒక్కరి అంకితభావంక్రమశిక్షణనాణ్యమైన బోధన విధానాల వల్లే ఈ గౌరవం సాధ్యమైందనిపేర్కొన్నారు అదేవిధంగా మా మిలీనియం స్కూల్ ఎప్పటికప్పుడు మారుతున్న కాలానికి అనుగుణంగా అప్డేటెడ్ వెర్షన్‌లో ముందుకు సాగుతూ ఆధునిక విద్యా విధానాల ను అమలు చేస్తోంది. విద్యార్థులకు ఉత్తమమైన నేర్చుకునే వాతావరణాన్ని అందించడం మా లక్ష్యం అని ఆయన అన్నారు మిలీనియం స్కూల్ ఎల్లప్పుడూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తూ ఆధునిక బోధన విధానాలను అనుసరిస్తూ ముందుకు సాగుతోంది ఈ అవార్డు స్కూల్ నాణ్యతకు బోధనలో ఉన్న ప్రతిభకుమ రోగుర్తింపుగానిలిచిందిభవిష్యత్తులో కూడా ఇలాంటి మరెన్నో విజయాలను సాధిస్తూ విద్యా రంగంలో మిలీనియం స్కూల్ మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటుందని తెలియచేశారు ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్స్ వరుణ్ రెడ్డి విశ్వనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలి:

● విప్ విజయరమణ రావు పిలుపు





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఏప్రిల్ 17:**సభకు అధిక సంఖ్యలో హాజరుకావాలని కాంగ్రెస్ శ్రేణులకు సూచన ఈనెల 20వ తేదీ సోమవారం మంథని నియోజకవర్గంలోని కాటారం మండల కేంద్రంలో జరగనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పిలుపునిచ్చారు .శుక్రవారం ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని తన నివాసంలో జూలపల్లి, ఎలిగేడు మండల కాంగ్రెస్ నాయకులతో సమావేశం నిర్వహించిన ఆయన, సీఎం పర్యటనను సఫలం చేయడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.సభకు అధిక సంఖ్యలో ప్రజలను తీసుకురావడంతో పాటు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి నాయకుడు బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు.ఈ సమావేశంలో ఎలిగేడు, జూలపల్లి మండల పార్టీ అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్, పలు గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## భావి జీవితం జాతీయ భావం, ధర్మ పరిరక్షణకు కృషి చేయాలి

● ఆర్.యు.పి.పి.టి. ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్.



**రాయికల్:ఏప్రిల్ 17 (ప్రజావాణి):**లక్ష్మీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ స్కూల్ అసిస్టెంట్ గా మద్దెల సరోజన గంగారాం సేవలందించి శుక్రవారం ఉద్యోగ విరమణ సందర్భంగా రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ పక్షాన జిల్లా శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ శాలువాతో ఘనంగా సత్కరించి భగవద్గీత ప్రదానం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో సరోజన మేడమ్ ఎంతో మంది జాతీయభావాలు కలిగిన ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్దారని,ఎనలేని సేవలు చేసారని, భావి జీవితం జాతీయత, ధర్మ పరిరక్షణకు కృషి చేయాలని,జాతీయతే దేశానికి శ్రీరామ రక్ష అని, భారతీయ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచానికి అదర్శవంతమైనవని,ధర్మో రక్షతి రక్షితః అన్న అచరణాత్మకత కలిగి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమం మద్దెల ప్రభాకర్, సుజాత, కస్తూరి శ్రీధర్, సత్యనారాయణ, శరత్ చంద్ర, కవిత, పద్మరాణి, సుచరిత, సింగని హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# పలాస జంట పట్టణాల్లో సాగుతున్న ప్లాస్టిక్ అక్రమ వినియోగము

- ఉత్త మాటగా మారిన. ప్లాస్టిక్ నిషేధము అమలు.
- అక్రమ ప్లాస్టిక్ గౌడన్లుకు భారీగా చేరుకుంటున్న ప్లాస్టిక్ నిల్వలు?
- పట్టించుకున్న నాథుడే లేకుండా పోయారు
- రాజస్థాన్ వాసులు సహాయము తో ఇక్కడ భారీగా అక్రం ప్లాస్టిక్ వ్యాపారము సాగుతుంది.
- పలాస మున్సిపాలిటీ కు కొత్తగా వచ్చిన కమీషనర్ శ్రీనివాస్ ప్లాస్టిక్ నిషేధము పై చర్యలు భయంకరంగా అమలు చేశారు.
- కొద్దికాలమే అన్నట్టుగా ఇక్కడ ప్లాస్టిక్ నిషేధము అమలు జరుగుతుందా?,














ప్రజావాణి

పలాస లో అక్రం ప్లాస్టిక్ గౌడున్లు తనిఖీలు చేశారు..


ప్రజావాణి

పలాస మున్సిపాలిటీ లో ప్లాస్టిక్ నిసేందించేందుకు కొత్త భారతీయుడు వచ్చాడు?

epaper.manaprajavaani.net

**పలాస ప్రజావాణి ప్రతినిధి :**పలాస జంట పట్టణాల్లో కోట్లాది రూపాయలు అక్రమ ప్లాస్టిక్ నిషేధము అమలు లో నీరు జారిపోయింది.బదిలీ అయిన కమీషనర్ ఇక్కడ అక్రమ ప్లాస్టిక్ అమ్మకాలు జరగకుండా ఆర్థిక అండ తో మౌనము వహించిన ఘనతే ఉంది.ఆయన బదిలీ అయిన తర్వాత కొత్తగా వచ్చిన కమీషనర్ శ్రీనివాస్ వచ్చినా కొత్తలో అక్రమ ప్లాస్టిక్ నిషేధము అమలు చేయడం లో కొన్ని కఠిన చర్యలు తీసుకున్నారు.అయితే కొత్త కమిషనర్ పలాస జంట పట్టణాల్లో అక్రమంగా అమ్మకాలు చేస్తున్న అక్రమ ప్లాస్టిక్ గౌడన్లుకు పై చర్యలు చేసేది లేకుండా పోయింది అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

రాజస్థాన్ ,బెంగాల్ అస్సాం తదితర ప్రాంతాల నుంచి వారానికి ఒక రోజు రాత్రి వేళల్లో ఇక్కడకు అక్రమ ప్లాస్టిక్ ను అక్రమంగా దిగుమతి జరుగుతుంది.రోజు కోట్ల రూపాయలు అక్రమ ప్లాస్టిక్ బిజినెస్ సాగుతున్న చర్యలు లేకుండా పోయింది. అసలు ప్లాస్టిక్ భూతం చాప కింద నీరుల పర్యావరణాన్ని కబలిస్తోంది. మన అవసరాలు తీరుస్తూ మన ఆరోగ్యాన్ని, భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసేందుకు విస్తరిస్తోంది. విషవలయంలో ఇప్పటికే చాలావరకు మనకు మనం చిక్కుకున్నాం. ఇప్పటికైనా తేరుకోకపోతే మన భవిష్యత్తును మనమే నాశనం చేసుకున్న వాళ్ళమవుతాం.అన్న చర్చ జరుగుతుంది. ముక్యంగా పలాస జంట పట్టణాల్లో అక్రమ ప్లాస్టిక్ అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి .విషం కక్కుతున్న ప్లాస్టిక్ భూతం పై ప్రత్యేక కథనం. ప్రజల దైనందిక జీవనంలో భాగమైన ప్లాస్టిక్ పర్యావరణాన్ని నాశనం చేస్తూ ప్రజలను విష వలయంలోకి నడుతోంది. నింగి, నేల, గాలి, నీరులను కలుషితం చేస్తూ భవిష్యత్తును ప్రశ్నార్థకంగా చేస్తోంది.ఇక్కడ అక్రమ ప్లాస్టిక్ నిషేధము అమలు చేయడం లేదు అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు..నిజాలు అధికారులు జోక్యం చేసుకొని నిజాలను వెలుగులోకి తేవాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు..జిల్లా అధికారులు మాత్రమే చర్యలు తీసుకోవాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు.

# యాంటీ డ్రగ్స్ అవేర్ నెస్ ప్రోగ్రాం..

- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐపిఎస్
- జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ..







**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,ఏప్రిల్ 17:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల"ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక"లో భాగంగా,జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం"అరైవ్ అలైవ్"మరియు మాదకద్రవ్యాల నిర్మూలన కోసం"యాంటీ డ్రగ్ అవేర్‌నెస్" కార్యక్రమాన్ని వికారాబాద్‌లోని శ్రీ సాయి డెంటల్ కళాశాల ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అదనపు డీజీపీ(ఆర్గనైజేషన్&హోమ్ గార్డ్స్)మరియు స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్ స్వాతి లక్రా,ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అతిథులుగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ,ఐఏఎస్ మరియు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపీఎస్ పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమం డిఎం,హెచ్ఓ శాఖ ఆధ్వర్యం లో అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడే సి.పి.ఆర్ విధానంపై వైద్య బృందంతో ప్రత్యక్షంగా ప్రదర్శన చేయించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులు నాటక రూపంలో ప్రదర్శించి ఆకట్టుకోగా,రోడ్డు ప్రమాదాలపై కళాజాత బృందం తమ ప్రదర్శనల ద్వారా ఆలోచింపజేశారు.రోడ్డు ప్రమాదాలకు దారితీసే అజాగ్రత్తల వల్ల కలిగే నష్టాలను వివరించే వీడియో చిత్రాలను ఈ సందర్భంగా ప్రదర్శించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి స్వాతి లక్రా మాట్లాడుతూ,చిన్నపాటి నిర్లక్ష్యం వల్లనే పెద్ద ప్రమాదాలు సంభవిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి ఒక్కరూ బాధ్యతగా ట్రాఫిక్ నిబంధనలు మరియు సిగ్నల్స్ పాటించాలని,తప్పనిసరిగా హెల్మెట్ ధరించి స్ట్రాప్ పెట్టుకోవాలని సూచించారు"స్పీడ్ థ్రిల్స్ బట్ కిల్స్"అని పేర్కొంటూ.అతివేగం,రాంగ్ రూట్ ప్రయాణం మరియు డ్రింక్ అండ్ డ్రైవ్ వంటివి ఒక నిండు కుటుంబాన్ని రోడ్డున పడేస్తాయని హెచ్చరించారు"సే నో టు డ్రగ్స్-యెస్ టు లైఫ్"అనే నినాదాన్ని ఇస్తూ,మాదకద్రవ్యాల జోలికి వెళితే జీవితం నాశనమవుతుందని, ఎవరైనా డ్రగ్స్ ఆఫర్ చేస్తే నిర్మొహమాటంగా కాదు అని చెప్పాలని పిలుపునిచ్చారు.అలాగే యువత సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తగా ఉండాలని,సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీ దీపక్ తివారీ మాట్లాడుతూ,జిల్లావ్యాప్తంగా రోడ్డు భద్రత మరియు డ్రగ్స్ నివారణపై విస్తృత కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రమాదాల నివారణకు ప్రతి గ్రామంలో 'రోడ్ సేఫ్టీ కమిటీలను' ఏర్పాటు చేశామని,అన్ని శాఖల అధికారులతో కలిసి జిల్లాలోని'బ్లాక్ స్పాట్స్'(ప్రమాద హెచ్చరిక ప్రాంతాలు)గుర్తించి తగిన నివారణ చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండి,ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని కోరారు.జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ,ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా అంతటా వినూత్నంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.రోడ్డు ప్రమాదలను అరికట్టేందుకు'అరైవ్ అలైవ్'ద్వారా అనేక కార్యక్రమాలు చేస్తున్నామని చెప్పారు.ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉచిత కంటి వైద్య పరీక్షలు జరిపి,అద్దాల పంపిణీ, ర్యాలీలు మరియు ఉచిత హెల్మెట్ల పంపిణీ వంటి చర్యలు చేపట్టామన్నారు.డ్రగ్స్ రహిత సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్పీ కోరారు.ఈ కార్యక్రమంలో డి.ఎం.హెచ్.ఓ,జిల్లా అదనపు ఎస్.పి.బి.రాములు నాయక్, డి.టి.సి. డి.ఎస్.పి.శ్రీనివాసులు,డి.సి.ఆర్.బి.డి.ఎస్.పి.జనయ్య, తాండూరు డి.టి.సి.యాదయ్య,జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు,ఆశా వర్కర్లు,లారీ యూనియన్ సభ్యులు,ఆటో యూనియన్ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో పాల్గొన్న డి సి వాణి






**ఘట్‌కేసర్, ఏప్రిల్ 17 (ప్రజావాణి):**దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధుల నివారణపై ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని నాగారం వార్డులో మున్సిపల్ అధికారులు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఏంటమాలజీ విభాగం దోమల నివారణ చర్యలను వేగవంతం చేసింది.మున్సిపల్ కమిషనర్ శ్రీ వినయ్ కృష్ణ రెడ్డి ఆదేశాల మేరకు, ఘట్‌కేసర్ డిప్యూటీ కమిషనర్ శ్రీమతి వాణి ప్రతి శుక్రవారం "ఫ్రైడే డ్రై డే" కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.ఈ నేపథ్యంలో నాగారం డివిజన్ పరిధిలోని అరవింద్ నగర్, దయార్కుంట ప్రాంతాల్లో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్టాల్స్ ద్వారా దోమ గుడ్డు నుండి లార్వా దశ వరకు, తదుపరి పెద్ద దోమగా మారే ప్రక్రియను మొబైల్ వీడియోలు, ఫ్లిప్ బుక్స్ ద్వారా వివరించారు. ఏంటమాలజీ సిబ్బంది ఇంటింటికీ తిరిగి నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించి వాటిని తొలగిస్తూ ప్రజలకు సూచనలు అందించారు. ముఖ్యంగా ఓవర్ హెడ్ ట్యాంకులు, డ్రమ్ములు, కూలర్లు, పాత టైర్లు, పూల కుండీలు, కొబ్బరి బొండాలు వంటి వాటిలో నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అలాగే కాలనీలు, బస్తీలు, గేటెడ్ కమ్యూనిటీలలో కాలనీ సంక్షేమ సంఘాలు, మహిళా సంఘాలు మరియు మున్సిపల్ అధికారులతో కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల భాగస్వామ్యాన్ని పెంచుతున్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ వాణి మాట్లాడుతూ, "దోమల నివారణ ప్రతి పౌరుని బాధ్యత. దోమల రహిత నగర నిర్మాణానికి వారానికి ఒకసారి ఇళ్లలో మరియు పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డి ఈ ఈ - ఎస్ డబ్ల్యూ ఎం శ్రీనివాస్, ఏ ఈ-బి చంద్రశేఖర్, ఎస్ ఎస్, ఈ ఎస్, డబ్ల్యూ ఈ ఎస్ (ఏంటమాలజీ) సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



**రాయికల్: ఏప్రిల్ 17 (ప్రజావాణి):**ఉద్యోగ,ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో రాయికల్ తహసీల్దార్ నాగార్జున కు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు.సీపీఎస్ రద్దు చేసి,వెంటనే పీఆర్సీ ప్రకటించాలని,పెండింగ్ బిల్లులు చెల్లించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.హెల్త్ కార్డులు ఇవ్వాలని,రిటైర్డ్ ఉద్యోగుల బిల్లులు చెల్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు అంతడుపుల గంగారాజం, బొల్లె గంగాధర్, రాపర్తి నర్సయ్య,ఎలిగేటి రాజాకిశోర్,దొంతి సతీష్, గాజంగి రాజేశం,ముక్కెర శేఖర్, చల్ల లక్ష్మారెడ్డి, కదుకుంట్ల అభయ్ రాజ్, చెట్పల్లి బాపూరావు, తిరుకోవెల వెంకట్ నర్సయ్య, ఆశన్న,నిరంజన్,కృష్ణ హరి,నరేష్,కార్తీక్, గిరిధర్,రాము,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ఉపాధ్యక్షుడుగా ఎన్నికైనకొమ్ము అశోక్ ని సన్మానించిన బిజెపి శ్రేణులు



**జమ్మికుంట ఏప్రిల్ 17 (ప్రజావాణి):** జమ్మికుంట పట్టణ ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన కొమ్ము అశోక్ ను బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు బిజెపి శ్రేణులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు సంపత్ రావు మాట్లాడుతూ కొమ్ము అశోక్ తెలంగాణ ఉద్యమంలో కీలకంగా వ్యవహారించాడని కొనియాడారు.ఉద్యమంలో విద్యార్థులను సమీకరించి ఎన్నో ఉద్యమ కార్యక్రమాలు చేసాడని తెలిపారు. నాయకత్వ లక్షణాలు వున్న కొమ్ము అశోక్ కు ఉపాధ్యక్ష పదవి రావడం సంతోషమన్నారు.బీజేపీ జమ్మికుంట పట్టణ ఉపాధ్యక్షుడిగా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపైన ఉద్యమించి పార్టీ పటిస్టానికి కృష చేయాలని సూచించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల మాజీ బిజెపి అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి,మోడెమ్ రాజు,పోడేటి అనిల్, బూర్గుపల్లి రాము, రామిడి శ్రీకాంత్ రెడ్డి,మహ్మద్ అంజద్, చల్లూరి ప్రభాకర్, జిల్లెల్ల రాజశేఖర్ రెడ్ట్, తదితరులు ఓల్గొన్నారు.

# ఉపాధి హామీలో ఐరిస్ సమస్య.



**మంథని. మన ప్రజావాణి.** మంథని మండలంలోని ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలకు కొందరికి ఐరిష్ సమస్య వల్ల అక్కడ పని చేపిచ్చే మేటిలు ఇంటికి పంపిస్తున్నారు ఇదేంటి అని అడుగుతే ఆధార్ ప్రాబ్లం ఉందని ఆధార్ అప్డేట్స్ చేసుకొని రమ్మని చెప్తున్నారు . కొందరు కూలీలు ఆధార్ అప్డేట్ చేయించుకున్నా కూడా ఐరిస్ సమస్య ఉండడంతో ఇంటికి రావాల్సి వస్తుంది ఈ విషయం గురించి మండల ఏపీఓ గారిని వివరణ అడగగా.. ఈ కేవైసీ చేసుకోవడం. అంటే కళ్ళను ఫోటో కొట్టినప్పుడు మొదట ఎలా ఉండేదో ఇప్పుడు అలా ఉంటేనే ఐరి స్ ప్రాబ్లం లేకుండా అవుతుందని చెప్తున్నారు. ఆధార్ ప్రాబ్లం ఆధార్ ను అప్డేట్ చేసుకోవాలని చెబుతున్నాను అలా అయితేనే సమస్య పరిష్కారం అవుతుందని చెబుతున్నారు.జనవరి 6 తారీకు నుండి ఇప్పటివరకు పని చేసిన ఉద్యోగులకు వేతనాలు లేవు వేతనాలు లేక చాలా ఇబ్బంది పడుతున్నామని ఇచ్చే జీతాలు కూడా అరకొర జీతాలు అని చాలీచాలని జీతాలతో ఐదు నెలల నుండి పనిచేస్తున్నామని రాష్ట్రంలో 12,500 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని వీరికి జీతాలు సరిగా రావడం లేదని ఎప్పుడు ఇస్తారో తెలియదు అని టార్గెట్ పెడుతూ మమ్మల్ని కూలీలతో పని చేపిస్తున్నారని ఏపీఓ.అన్నారు

# గాయత్రి నిర్భయ డెత్ క్లైయిమ్ చెక్ కుటుంబ సభ్యులకు అందజేసిన

- ముున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ కౌన్సిలర్లు



**జమ్మికుంట ఏప్రిల్ 17 (ప్రజావాణి):**గాయత్రి బ్యాంకు జమ్మికుంట శాఖ యందు జరిగిన ఒక కార్యక్రమంలో గాయత్రి బ్యాంకు యొక్క ఖాతాదారులైన నాగపురి వెంకటస్వామి ప్రమాదవశాత్తు మరణించగా మృతుడికి ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు యందు గల గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతాపై గల ప్రమాదభీమా సౌకర్యం ద్వారా నామిని భార్య నాగపురి విజయ కి 1లక్ష రూపాయల చెక్కును గాయత్రి బ్యాంకు జమ్మికుంట శాఖలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ చేతులమీదుగాఅందజేశారుఈ కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ ఒడ్డుల మహేంధర్ పాల్గోన్నారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ మధ్య తరగతి వ్యాపార ఉద్యోగ వర్గ ప్రజలకు గాయత్రి బ్యాంకు వారు ఋణాలను ఇస్తున్నారని నామమాత్రపు చార్జీలతో లక్ష రూపాయల ప్రమాద భీమా ద్వారా ఖాతాదారుల కుటుంబాలకు తమ వంతు బాధ్యతని నిర్వర్తించగలుగుతున్నారని అన్నారు. వినియోగదారులకు 24 గంటలు ఏటీఎం లలో నగదు అందుబాటులో ఉంచడం ద్వారా జమ్మికుంట పరిసర ప్రాంత ప్రజల నగదు అవసరాలను తీరుస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ పోనగంటి రాము, కోలుగురి సురేష్, చింతల శ్రీనివాస్, చుంచు శివ, కందాల రాము తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



**రాయికల్:ఏప్రిల్ 17 (ప్రజావాణి)** :రాయికల్ మండలంలోని ఇటిక్యాల సెక్టార్ లోని ఇటిక్యాల 5వ అంగన్వాడీ కేంద్రంలో ఆయా గా విధులు నిర్వహిస్తున్న సాయమ్మ దురదృష్టవశాత్తు శుక్రవారం మరణించగా ఆమె కుటుంబ సభ్యులను ఐసిడిఎస్ సిడిపివో మమత పరామర్శించి దహన సంస్కారాల నిమిత్తం 10 వేల రూపాయలను అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీరటి శ్రీనివాస్,వార్డు సభ్యులు ఉట్నూరి నరేష్, సెక్టార్ సూపర్వైజర్ అనూహ్య,అంగన్వాడీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగ్గిల స్వప్న,అంగన్వాడీ టీచర్లు సుజాత,సువర్ణ, అనురాధ,రమ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల డిమాండ్ సాధనకై పిలుపు

- తహశీల్దార్ లకు వినతి పత్రం అందజేసి పి ఆర్ టి యు నాయకులు
- జూన్ 2 నాటికి పి ఆర్ సి అమలు చేయాలి:జిల్లా అధ్యక్షుడు మహేందర్ రెడ్డి





**షాబాద్// ఏప్రిల్ 17( ప్రజావాణి):** షాబాద్ మండల పి ఆర్ టి యు, ఇతర ఉద్యోగ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు తమ డిమాండ్ ల సాధనకోసం మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లాపి ఆర్ టి యు అధ్యక్షుడు మహేంద్ర రెడ్డి మాట్లాడుతూ... పీఆర్సీ అమలు, రిటైర్ ఉద్యోగుల పెన్షన్ చెల్లింపు, పెండింగ్ బిల్లులతో పాటు డి ఎ విడుదల చేయాలని, వీఆర్ఏ ఇలా సమస్య పరిష్కారం, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యచరణ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం షాబాద్ మండల తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎస్ఐ కూచిపూడి జగదీష్‌కు జన్మదిన శుభాకాంక్షలు

- శాలువా కప్పి, కేక్ కట్ చేయించి అభినందించిన కాకరవాయి కాంగ్రెస్ నాయకులు.



**తిరుమలాయపాలెం, ప్రజావాణి:** తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ కూచిపూడి జగదీష్ కి మండల కాంగ్రెస్ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకుడు కట్కూరి శ్రీనివాసరెడ్డి, తవడ బోయిన కృష్ణ, మోరపాక నాగయ్య, ఇందుర్తి మధుసూదన్ రెడ్డి కలిసి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి అభినందించారు. అనంతరం ఎస్ఐ జగదీష్ చేత కేక్ కట్ చేయించి, స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కట్కూరి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి మండలంలో శాంతి భద్రతల పరిరక్షణలో జగదీష్ గారు విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో పకడ్బందీగా బందోబస్తు నిర్వహించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయడంలో ఆయన పాత్ర ప్రశంసనీయమని పేర్కొన్నారు. అదేవిధంగా మండలంలో డ్రగ్స్ నివారణకు కృషి చేయడం, రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వంటి చర్యలు తీసుకుంటూ ప్రజలకు చేరువగా సేవలు అందిస్తున్నారని కొనియాడారు

## మండలంలోని పలు గ్రామాలకు నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత : ఏఈ శ్రీనివాసరావు



**చిలుకూరు ఏప్రిల్ 17 (ప్రజావాణి):** చిలుకూరు మండలం పరిధిలోని చేన్నారిగూడేం, ఆచార్యులు గూడెం గ్రామాలలో ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని 11 కేవీ లైన్ల కింద ఉన్నటువంటి చెట్లు కొట్టే కార్యక్రమం ఉన్నది కావున ఈ యొక్క విషయాన్ని గమనించి విద్యుత్ వినియోగదారులందరూ విద్యుత్ సిబ్బందికి సహకరించగలరని ఏఈ శ్రీనివాసరావు తెలిపారు.

## అస్సాం సీఎం హేమంత్ బి శ్వశర్మపై మంతని పోలీస్ స్టేషన్లో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

- ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ పోరాట సమితిరాష్ట్ర ఉపాధ్యక్షులు.. అక్కపాక సంపత్ కుమార్.



**మంథని. మన ప్రజావాణి.** మంథనిలో ఈరోజు నిన్నటి రోజున అస్సాం సీఎం హేమంత్ బి శ్వశర్మ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పైన కుల వివక్షమైన ఆరోపణలు చేసి మతోన్మాద శక్తులను ప్రేరేపించి ఒక దళిత నాయకుడైన మల్లికార్జున ఖర్గే మీద అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయవలసిందిగా ఈరోజు మంతని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంతెన రాకేష్ పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గొడుగుల పంపిణీ






**ఘట్కేసర్, ఏప్రిల్ 17 (ప్రజావాణి):**ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, 320 ఎఫ్ రీజియన్ గవర్నర్ లయన్ డా. చంద్రశేఖర్ ఆర్యా గారి ప్రోద్బలంతో ఘట్కేసర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గొడుగుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. సమాజంలో అవసరమైన వారికి సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు క్లబ్ ప్రతినిధులు తెలిపారు. క్లబ్ ప్రెసిడెంట్ లయన్ సారా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, ఘట్కేసర్ రైల్వే గేట్ సమీపంలో ఎండలో పని చేస్తున్న మోచి బాలయ్యకు ఒక గొడుగు అందజేశారు. అలాగే గాజులు అమ్ముకుంటూ ఎండలో ఇబ్బంది పడుతున్న జ్యోతి అనే మహిళకు కూడా గొడుగును అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ రేసు లక్ష్మారెడ్డి, మెంబర్షిప్ ప్రెసిడెంట్ బచ్చు నాగేష్ కుమార్ గుప్తా, మారం లక్ష్మారెడ్డి, ఉడుత హిమబిందు నవీన్, బోగా శ్రీలక్ష్మి హరినాథ్, సారా మురళి గౌడ్, సగ్గ వేణుమాధవ్, మమతా శర్మ, గోరుకంటి రవి రాజు, బోగా హరినాథ్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## పందిళ్ళపల్లి వ్యవహారంలో మళ్లీ నిబంధనలకు పాతర

- చోటు చేసుకుంటున్న నాటకీయ పరిణామాలు..
- సాక్షాత్తు డిపిఓ ఇచ్చిన ఆదేశాలు పాటించని చింతకాని ఎంపీ ఓ
- విచారణ ముగిసిందిగా అంటూ...ఎంపీ ఓ వివరణ అడ్డగోలు సమాధానం
- మైనర్ గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించి నివేదిక ఇచ్చే తీరిక లేకపాయే
- ఐదు రోజుల గడువు బుట్టదాఖలు
- సాక్షాత్తు డిపిఓ ఆదేశాలు పాటించని చింతకాని ఎంపీఓపై చర్యలు ఉంటాయా...?
- మరి ఐదు రోజులు గడువు ఆదేశాలు ఏమిటో...? ఆ జిల్లా అధికారులు కెరుకే నా...!




**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ఖమ్మం జిల్లా చింతకాని మండలం పందిళ్ళపల్లి ఓ ప్లాట్ రేకుల షెడ్డు వ్యవహారంలో నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. నాటి జిల్లా కలెక్టర్ కు గ్రీవెన్స్ లో పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన బాధితులు ఫిర్యాదు మేరకు మరియు మన ప్రజావాణి తెలుగు దినపత్రిక సమగ్ర కథనాలకు స్పందనగా జిల్లా కలెక్టర్ డిపిఓ సుమోటోగా స్వీకరించిన ఫిర్యాదును జిల్లా పంచాయతీ అధికారి రెండు దశల్లో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం తో పాటు జిల్లా కలెక్టరేట్లో తన చాంబర్లో విచారణ చేశారు. విచారణలో పందిళ్ళపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శిగా 2009 2010 సంవత్సరంలో విధులు నిర్వహించిన బండి నాగేంద్రబాబు బాధితులకు సమాచారం ఎటువంటి డాక్యుమెంట్లు ముటిషన్లు అనుమతి లేకుండా నిర్లక్ష్యంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఓ ప్లాటు రేకుల షెడ్డు ఓ మహిళకు అక్రమంగా అడ్డగోలుగా పంచాయతీ రికార్డులలో నమోదు చేసి నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు రెండు దశల్లో జరిగిన విచారణలో జిల్లా పంచాయతీ అధికారి అందిన ఫిర్యాదులు రికార్డులు ప్రకారం తేల్చ రు. ఈ నేపథ్యంలో ఈనెల నాలుగో తారీఖున స్థానిక చింతకాని ఎంపీ ఓ కు పందిళ్ళపల్లి రికార్డులను పరిశీలించి ఆ గ్రామపంచాయతీ రికార్డుల ప్రకారం నివేదిక ఐదు రోజుల్లో అందించాలని జిల్లా పంచాయతీ అధికారి ఆదేశిస్తూ సర్క్యులర్ జారీ చేశారు. సుమారు 13 రోజులు గడువు ముగిసినప్పటికీ సంబంధిత మండల పంచాయతీ అధికారిని ఆ దిశగా చర్యలు తీసుకోలేదని సమాచారం అందింది. ఈ మేరకు స్థానిక ఎంపీ ఓను మన ప్రజావాణి తెలుగు దినపత్రిక ఖమ్మం బ్యూరో ప్రతినిధి చరవానిలో వివరణ కోరగా స్పందిస్తూ మళ్లీ విచారణ ఏంటండీ డిపిఓ రెండుసార్లు రికార్డులను పరిశీలించి విచారణ చేశారు. కదా మళ్లీ ఏమి ఆదేశాలు వచ్చాయి అంటూ ప్రజావాణి ప్రతినిధి ప్రశ్నించడం విశేషం. పైగా మీరు కూడా ఒకసారి పందిళ్ళపల్లి పంచాయతీ కార్యాలయానికి రావాలంటూ ఇప్పుడే పందిళ్ళపల్లి పంచాయతీ కార్యదర్శి కి సమాచారం అందిస్తానని నిర్లక్ష్యంగా వ్యవహరించడం మీరు కూడా విచారణకు రావాలంటూ బాధితులకు సూచించడం సదరు ఎంపీఓ పనితీరుకు నిదర్శనంగా మారిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా ఓ మండల పంచాయతీ అధికారిని డిపిఓ ఇచ్చిన ఆదేశాలను పెద్దగా పట్టించుకోకపోగా కాలయాపన చేసినట్లు ఆరోపణలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సాక్షాత్తు జిల్లా పంచాయతీ అధికారి ఇచ్చిన ఆదేశాలు పెట్టిన గడువును సైతం ధిక్కరించినట్లు బాధితులు మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. బాధితులు మండల ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ వ్యాప్తంగా ప్రజా పాలన 99 రోజుల కార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆయా ప్రభుత్వ శాఖల్లో పెండింగ్ లో ఉన్న ఫైళ్లు సమస్యలు క్లియర్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావించిన వేళ గత మూడు నాలుగు నెలలుగా ఓ పంచాయతీ కార్యాలయంలో జరిగిన అవినీతి అక్రమాలపై అందిన ఫిర్యాదు పై చర్యలు తీసుకునేందుకు మండల స్థాయి అధికారులు సైతం పెద్దగా శ్రద్ధ చూపకపోవడం పట్ల మండల ప్రజలు హక్కుల సంఘాలు బాధితులు అసహనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా జిల్లా పంచాయతీ అధికారి అధికారికంగా 4/4/2026 న స్థానిక ఎంపిఓను ఆదేశిస్తూ ఐదు రోజుల్లో నివేదిక అందజేయాలని స్పష్టంగా జారీ చేసినట్లు తెలిసింది. ఓ మైనర్ పంచాయతీ రికార్డులను పరిశీలించి నివేదిక తయారు చేసి సంబంధిత జిల్లా పంచాయతీ అధికారికి నివేదిక ఇవ్వాల్సిన సదరు ఎంపీ ఓ సైతం నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల పలువురు అసహనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారి స్పందించి నాడు అక్రమాలకు పాల్పడిన పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకొని అందిన ఆదేశాలను పాటించని చింతకాని ఎంపీ ఓపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని బాధితులు మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించండి - ఇంటికి సురక్షితంగా చేరండి

- మంచిర్యాల డిసిపి భాస్కర్
- గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం





**మందమర్రి, (మన ప్రజావాణి) ఏప్రిల్ 17:**“అరైవ్ అలైవ్ ” కార్యక్రమ షెడ్యూల్‌లో భాగంగా శుక్రవారం రోజున మందమర్రి టోల్ ప్లాజా వద్ద రోడ్డు భద్రతపై, గోల్డెన్ అవర్, సీపీఆర్ పై ప్రత్యేక శిక్షణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, డాక్టర్లు సిద్ధార్థ్, శైలేష్ లు ముఖ్య అతిథులు గా హాజరై, రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజల బాధ్యతపై ముఖ్యమైన సూచనలు చేశారు. వైద్య నిపుణులు సీపీఆర్ చేసే విధానాన్ని ప్రాక్టికల్‌గా చూపించి, ప్రజలకు, డ్రైవర్లకు శిక్షణ ఇచ్చారు. పలువురు వైద్య నిపుణులు ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన అత్యవసర చర్యలపై అవగాహన కల్పించారు. డీసీపీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి “గోల్డెన్ అవర్ ఎంతో కీలకమని వివరించారు. ప్రమాదం జరిగిన వెంటనే మొదటి ఒక గంటలో సరైన వైద్య సహాయం అందితే ప్రాణాలను కాపాడే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని తెలిపారు. డ్రైవర్లు, ప్రయాణికులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రమాదం జరిగినప్పుడు బాధితులను వెంటనే సమీప ఆసుపత్రికి తరలించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రాణాలను కాపాడటంలో సీపీఆర్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. గుండె ఆగిపోయినప్పుడు లేదా శ్వాస ఆగినప్పుడు వెంటనే సీపీఆర్ చేయడం ద్వారా బాధితుడి ప్రాణాలను కాపాడే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు, ప్రాణం విలువపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు వినూత్నంగా యమధర్మరాజు, చిత్రగుప్తుని వేషధారణలో ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే ఎదురయ్యే ప్రమాదాలు, ప్రాణ నష్టం గురించి స్పష్టంగా వివరించారు.

డీసీపీ చేతుల మీదుగా రోడ్డు సైడ్ షాప్ కీపర్స్, డ్రైవర్స్ కి ఫస్ట్ ఐడ్ కిట్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ పర్స రమేష్, సర్కిల్ ఎస్ఐలు ఆంజనేయులు, గంగారాం, శ్రీధర్, నరేష్, డాక్టర్స్ సిదార్థ్, శైలేష్ పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమశాఖ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలి

- ఐటీడీఏ భద్రాచలం పీవో బి. రాహుల్
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లా గిరిజన సంక్షేమశాఖలోని హెచ్ఎం, వార్డెన్, ప్రిన్సిపాల్ తో సమీక్ష
- విద్యార్థుల సంఖ్యను పెంచే బాధ్యత హెచ్ఎం, వార్డెన్, ఉపాధ్యాయులదే..
- బాధ్యత లేని హెచ్ఎం, వార్డెన్ ఉపాధ్యాయులపై చట్టపరమైన చర్యలు





**భద్రాచలం/మన ప్రజావాణి (ఏప్రిల్ 17):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, వసతి గృహాలలో హెచ్ఎంలు వార్డెన్లు ప్రిన్సిపాల్ లు ఉపాధ్యాయులు అందరూ కలిసి రాబోయే విద్యా సంవత్సరానికి తప్పనిసరిగా ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలకు అందిస్తున్న వసతి సౌకర్యాల గురించి, పిల్లల తల్లిదండ్రులకు, గ్రామప్రజలకు తెలియజేసి, అనుకున్న దానికంటే ఎక్కువ శాతం విద్యార్థులు మన పాఠశాలల్లో చేరే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అశ్రద్ధ చేసే ఉపాధ్యాయులపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం రోజు సాయంత్రం ఐటిడిఏ కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, వసతి గృహాలు, పోస్ట్ మెట్రిక్, ప్రీ మెట్రిక్ హెచ్ఎం, వార్డెన్, ప్రిన్సిపాల్ లతో చేపట్టవలసిన కార్యాచరణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపటితో ప్రైమరీ పాఠశాలల్లో పరీక్షలు అయిపోతున్నందున పేపర్లు దిద్దేసి ప్రోగ్రెస్ రిపోర్ట్ లు తయారుచేసి, పిల్లల యొక్క పేరెంట్స్ మీటింగ్ పెట్టి పాఠశాలకు సమకూరుస్తున్న, వివిధ రకాల వసతి సౌకర్యాల గురించి తెలియజేయాలని, అలాగే పిల్లల యొక్క తల్లిదండ్రులకు ప్రత్యేకంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయాలని అన్నారు. పిల్లలను తల్లిదండ్రులకు అప్పగించి ఇండ్లకు పంపించేటప్పుడు సరియైన జాగ్రత్తలు తెలియజేయాలని, వేసవి సెలవులకు వెళ్లిన పిల్లలు ఇష్టానుసారంగా తిరగకుండా చూసే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. 20వ తారీకు నాడు ప్రతి పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థుల యొక్క స్కాలర్షిప్ సంబంధించిన అవేర్నెస్ ప్రోగ్రాం ఏర్పాటు చేసి విద్యార్థిని విద్యార్థులకు అందిస్తున్న స్కాలర్షిప్ ల గురించి తెలియజేయాలని, అలాగే గురుకులాలు ఆశ్రమ పాఠశాలలో వసతి గృహాలలో మైనర్, మేజర్ రిపేర్ కు సంబంధించిన ఏమైనా పనులు ఉంటే ఎస్టిమేట్ తయారు చేసి తనకు పంపించాలని, మైనర్ రిపేర్ చేయమైనా ఉంటే ట్రైబల్ వెల్ఫేర్ తెలియజేసి చేయించుకోవాలని అన్నారు. ప్రైవేట్ బిల్డింగ్స్ ఏమైనా ఉంటే సంబంధిత ఓనర్ తో కోఆర్డినేషన్ చేసుకొని మైనర్ రిపేర్ చేయించాలని అన్నారు. అలాగే పాఠశాలల్లో ఫ్యాన్లు, టాయిలెట్లు ఎక్కడ అవసరం పడతాయో దానికి సంబంధించిన వివరాలు అందిస్తే తప్పనిసరిగా సమకూరుస్తానని అన్నారు. అదేవిధంగా బడిబాట కార్యక్రమంలో మీ పాఠశాలల స్పెషలాఫీసర్లతోపాటు, హెచ్ఎం, వార్డెన్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మీ దగ్గర ఉన్న గ్రామాలలో పిల్లలతో కలిసి లోకల్ పబ్లిక్ ను కూడా కోఆర్డినేషన్ చేసుకొని, గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలలో విద్యార్థిని విద్యార్థులకు సమకూరుస్తున్న కాస్మోటిక్ మొదలుకొని యూనిఫాం, మెనూ, క్రీడాకారులకు అందిస్తున్న సౌకర్యాల గురించి తెలియజేయాలని అన్నారు. ప్రతి కార్యక్రమాన్ని ఫోటో షూట్ చేసి తప్పనిసరిగా తనకు పంపించాలని అన్నారు. అలాగే ఈ సంవత్సరం క్రీడలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నందున, ఈ సమ్మర్ క్యాంపులో ప్రతి పాఠశాల నుండి నిష్ణాతులైన విద్యార్థినీ విద్యార్థులను సిద్ధం చేయాలని, 60 మంది బాలికలు, 60 మంది బాలురకు సమ్మర్ క్యాంప్ క్రీడలతోపాటు పిల్లలకు వారికి ఇష్టమైన ఆర్ట్, క్రాఫ్ట్ మ్యూజిక్ లో శిక్షణ అందిస్తామని అందుకు విద్యార్థులను సిద్ధం చేయాలని అన్నారు. రాబోయే విద్యా సంవత్సరం అన్ని పాఠశాలలకు గ్రీన్ చాట్ బోర్డ్, డ్యూయల్ చేసి బల్లలు బెంచీలు తప్పనిసరిగా అందిస్తానని, ఎస్ఓఈ ఖమ్మం, సిఓఈ భద్రాచలం కళాశాలలకు కంప్యూటర్లు తప్పనిసరిగా ఇప్పించడానికి ప్రయత్నిస్తానని అన్నారు. ఆశ్రమం పాఠశాలల హెచ్ఎం, వార్డెన్ లు, ఉపాధ్యాయులు అందరూ అందుబాటులో ఉండాలని, అనధికారికంగా ఎవరు సెలవులు పెట్టి వెళ్ళకూడదని, సంబంధిత అధికారుల అనుమతి లేకుండా వెళ్లిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ సమన్వయంతో ఈ కార్యక్రమాలను ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకొని బాధ్యతగా నిర్వహించి విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఏసిఎంఓ రమేష్, స్పోర్ట్స్ అధికారి గోపాలరావు, గురుకులం ఏవో నరేందర్, వివిధ పాఠశాల, కళాశాలల నుండి ప్రిన్సిపాల్, హెచ్ఎం, వార్డెన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## టిఆర్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ జిల్లా చైర్మన్ గా పారనంది పరమేశ్వర్



**మందమర్రి, (మన ప్రజావాణి) ఏప్రిల్ 17:**టిఆర్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ జిల్లా చైర్మెన్ గా పట్టణానికి చెందిన పారనంది పరమేశ్వర్ ఎన్నికయ్యారు. ఈ మేరకు అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు కర్నంగి మత్స్యరాజు, నేషనల్ డైరెక్టర్ రావుల తిరుపతయ్య లు శుక్రవారం పరమేశ్వర్ కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ మాట్లాడుతూ తన పై నమ్మకంతో పదవీ బాధ్యతలు అప్పగించిన అసోసియేషన్ జాతీయ, రాష్ట్ర, నాయకులకు, తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మానవ హక్కుల పరిరక్షణకు, అవినీతికి వ్యతిరేకంగా సంఘాన్ని బలోపేతం చేస్తూ, ప్రజల్లో అవగాహన పెంచేందుకు కృషి చేస్తానని తెలిపారు.

ప్రజావాణి తెలుగు డైలీ
శనివారం, ఏప్రిల్ 18, 2026



# వాంఖడేలో 'డికాక్' విధ్వంసం..



ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ముంబైలోని వాంఖడే స్టేడియం మరోసారి పరుగుల పండగకు వేదికైంది. పంజాబ్ కింగ్స్‌తో జరుగుతున్న కీలక పోరులో ముంబై ఇండియన్స్ బ్యాటర్లు శివాలెత్తారు. ముఖ్యంగా ఓపెనర్ క్వింటన్ డికాక్ తనదైన శైలిలో విధ్వంసం సృష్టించడంతో ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 195 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది.టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన ముంబై ఇండియన్స్‌కు ఓపెనర్ క్వింటన్ డికాక్ అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చాడు. ఇన్నింగ్స్ మొదటి ఓవర్ నుంచే పంజాబ్ బౌలర్లపై విరుచుకుపడిన అతను, మైదానం నలుమూలలా బౌండరీల వర్షం కురిపించాడు. అద్భుతమైన టైమింగ్‌తో ఆడుతూ కేవలం కొద్ది బంతుల్లోనే సెంచరీ మార్కును అందుకున్నాడు. మొత్తం 112 పరుగులు చేసిన డికాక్, వాంఖడే ప్రేక్షకులను తన బ్యాటింగ్‌తో ఉర్రూతలూగించాడు. డికాక్ ఒకవైపు పంజాబ్ బౌలర్లను ఊచకోత కోస్తుంటే, మరోవైపు యువ ఆటగాడు నమన్ ధిర్ బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. కీలక సమయంలో క్రీజులోకి వచ్చిన నమన్, 50 పరుగులతో అర్ధసెంచరీ సాధించి ముంబై భారీ స్కోరు సాధించడంలో తన వంతు సహకారం అందించాడు. వీరిద్దరి దూకుడుతో ముంబై స్కోరు బోర్డు రాకెట్ వేగంతో దూసుకెళ్లింది. పంజాబ్ కింగ్స్ బౌలర్లలో స్టార్ పేసర్ అర్షదీప్ సింగ్ మరోసారి తన సత్తా చాటాడు. ముంబై బ్యాటర్లు అటాకింగ్ చేస్తున్నప్పటికీ కట్టుదిట్టమైన బౌలింగ్‌తో 3 వికెట్లు పడగొట్టి ముంబైని కొంతవరకు నియంత్రించాడు. మిగిలిన బౌలర్లలో జాన్సన్ మరియు శశాంక్ తలో వికెట్ తీసుకున్నారు. అయితే, డికాక్ సెంచరీ దాటికి పంజాబ్ బౌలర్లు భారీగా పరుగులు సమర్పించుకున్నారు. విజయానికి 196 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగనున్న పంజాబ్ కింగ్స్‌కు ఇది కచ్చితంగా సవాల్‌తో కూడుకున్నదే. వాంఖడే పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండటంతో సెకండ్ ఇన్నింగ్స్‌లో పంజాబ్ బ్యాటర్లు ఎలా స్పందిస్తారనేది ఆసక్తికరంగా మారింది. భారీ ఛేజింగ్‌ను ఎదుర్కోవడంలో పంజాబ్ ఓపెనర్ల పాత్ర కీలకం కానుంది.

# కోహ్లీని కాదని ప్రదీప్ సాంగ్వాన్‌ను తీసుకున్న ఢిల్లీ



టీమ్ ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అంటే ఇప్పుడు ఒక బ్రాండ్. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు అతను వెన్నెముక. అయితే, 2008లో జరిగిన మొట్టమొదటి ఐపీఎల్ వేలంలో ఢిల్లీ డేర్‌డెవిల్స్ (ప్రస్తుత ఢిల్లీ క్యాపిటల్స్) కోహ్లీని కాదని ప్రదీప్ సాంగ్వాన్‌ను ఎంచుకోవడం అప్పట్లో పెద్ద చర్చకు దారితీసింది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో భారత మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ ఆ నిర్ణయం వెనుక ఉన్న అసలు కారణాలను వెల్లడించాడు. జట్టులో బ్యాటర్లు ఎక్కువగా ఉండటం వల్లే కోహ్లీని తీసుకోలేకపోయామని సెహ్వాగ్ స్పష్టం చేశారు. సెహ్వాగ్ మాటల ప్రకారం.. 2008లో ఢిల్లీ జట్టులో ఓపెనర్లుగా తాను, గౌతమ్ గంభీర్ ఉండేవాళ్లమని, తమ టీమ్‌లోనే శిఖర్ ధావన్, తిలకరత్న దిల్షాన్ కూడా ఉన్నారని గుర్తు చేశాడు. వారు కూడా ఓపెనర్లే అయినప్పటికీ, తాను గంభీర్ ఓపెనింగ్ చేయడం వల్ల వారిని మూడు, ఐదు స్థానాల్లో ఆడించాల్సి వచ్చేదని తెలిపాడు. నాలుగో స్థానంలో మనోజ్ తివారీ ఉండేవాడని, ఇలా టీమ్ మొత్తం టాప్ ఆర్డర్ బ్యాటర్లతో నిండిపోయిందని పేర్కొన్నాడు. ఆ సమయంలో విరాట్ కోహ్లీ కూడా టాప్ ఆర్డర్‌లోనే బ్యాటింగ్ చేసేవాడని, అతన్ని ఎక్కడ ఆడించాలో తమకు అర్థం కాలేదని సెహ్వాగ్ వివరించాడు. జట్టులో బ్యాటింగ్ విభాగం బలంగా ఉన్నా, బౌలింగ్ లో లోటు ఆ సమయంలో కనిపించిందని సెహ్వాగ్ అన్నాడు. విరాట్ కోహ్లీని టీమ్‌లోకి తెచ్చేంత ఖాళీ తమ బ్యాటింగ్ లైన్ అప్‌లో లేదని, తమకు అప్పుడు ఒక మంచి బౌలర్ అవసరం పడిందని తెలిపాడు. అందుకే కోహ్లీని వదిలేసి ఎడమచేతి వాటం పేసర్ ప్రదీప్ సాంగ్వాన్‌ను తీసుకోవాలని నిర్ణయించుకున్నామని సెహ్వాగ్ చెప్పుకొచ్చాడు. ఆ వేలంలో ఆర్సీబీ కోహ్లీని కేవలం రూ. 12 లక్షలకే దక్కించుకుంది. ఆ తర్వాత కోహ్లీ చరిత్ర సృష్టించడం అందరికీ తెలిసిందే. ఇక వేలం సమయంలో ఢిల్లీకి సెహ్వాగే కెప్టెన్ గా ఉండి, జట్టు మేనేజ్మెంట్ నిర్ణయాల్లో కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. మరోవైపు గత 19 ఏళ్లుగా కోహ్లీ ఒకే జట్టు తరపున ఆడుతుండటం విశేషం. ఢిల్లీ వదులుకున్న కోహ్లీ, బెంగళూరు జట్టుకు ప్రాణప్రదంగా మారాడు. ఐపీఎల్ చరిత్రలో ఇప్పటివరకు 272 మ్యాచ్‌లు ఆడిన విరాట్ ఏకంగా 8,889 పరుగులు సాధించాడు. ఇందులో 8 సెంచరీలు, 65 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఐపీఎల్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా కోహ్లీ రికార్డు నెలకొల్పాడు. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ 2026 సీజన్‌లో కూడా కోహ్లీ తన విశ్వరూపం చూపిస్తున్నాడు. ఐదు మ్యాచ్‌ల్లోనే రెండు హాఫ్ సెంచరీలతో కలిపి 228 పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్ రేసులో అందరికంటే ముందున్నాడు. ఒకవేళ ఆరోజు ఢిల్లీ కోహ్లీని తీసుకుని ఉంటే, ఆ టీమ్ చరిత్ర మరోలా ఉండేదని ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు. ఇక ఐపీఎల్ మొదలై 19 ఏళ్లు గడుస్తున్నప్పటికీ గతేడాదే ఆర్సీబీ తొలి టైటిల్ నెగ్గగా, ఢిల్లీ మాత్రం ఇప్పటివరకు రన్నరప్ తో సరిపెట్టుకుంది.

# హార్దిక్ పాండ్యా కెప్టెన్సీ ఆశించిన స్థాయిలో లేదు

## హార్దిక్ పాండ్యాపై మనోజ్ తివారీ విమర్శలు



ఐపీఎల్ 2026 సీజన్లో భాగంగా ముంబై ఇండియన్స్ జట్టు వరుస పరాజయాలతో సతమతమవుతోంది. ఇప్పటివరకు ఆడిన 5 మ్యాచ్‌ల్లో కేవలం ఒకే ఒక్క విజయాన్ని నమోదు చేసిన ముంబై ఇండియన్స్.. పాయింట్ల పట్టికలో అట్టడుగు నుంచి రెండో స్థానంలో ఉంది. గురువారం పంజాబ్ కింగ్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో కూడా ఘోరంగా ఓడిపోవడంతో కెప్టెన్ హార్దిక్ పాండ్యాపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేవలం మార్చి 29న కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుపై మాత్రమే ముంబై ఇండియన్స్ విజయం సాధించింది.ముంబై ఇండియన్స్ వైఫల్యాలపై మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ ఘాటుగా స్పందించారు. హార్దిక్ పాండ్యా కెప్టెన్సీ ఆశించిన స్థాయిలో లేదని.. జట్టును ముందుండి నడిపించడంలో హార్దిక్ విఫలమవుతున్నాడని విమర్శించారు. రోహిత్ శర్మ సారథ్యంలో ముంబై జట్టు 2013 నుంచి 2023 మధ్య 5 ట్రోఫీలను గెలుచుకుందని గుర్తు చేసిన మనోజ్ తివారీ.. రోహిత్‌ను కెప్టెన్సీ నుంచి తొలగించడం ద్వారా ఫ్రాంచైజీ పెద్ద అన్యాయం చేసిందని అభిప్రాయపడ్డారు."హార్దిక్ పాండ్యా తనంతట తానుగా కెప్టెన్సీ బాధ్యతల నుంటి తప్పుకుని, తిరిగి రోహిత్ శర్మకు పగ్గాలు అప్పగించాలి" అని మనోజ్ తివారీ సూచించారు. గత రెండేళ్లుగా ముంబైకి ట్రోఫీ రాలేదని.. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ఈ ఏడాది కూడా అదే పునరావృతమయ్యేలా ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జట్టులో ఐకమత్యం లోపించిందని, కెప్టెన్ నిర్ణయాలు సరిగ్గా లేవని ఆయన కుండబద్దలు కొట్టారు.పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో హార్దిక్ తీసుకున్న నిర్ణయాలను మనోజ్ తివారీ తప్పుబట్టారు. విధ్వంసకర బ్యాటర్ షెర్ఫాన్ రూథర్‌ఫోర్డ్‌ను కాదని, హార్దిక్ తనను తాను బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుకు ప్రమోట్ చేసుకోవడం వల్ల జట్టు నష్టపోయిందని విమర్శించారు. అలాగే జస్ప్రీత్ బుమ్రాతో మొదటి ఓవర్ వేయించకపోవడం.. ఫామ్‌లో లేని దీపక్ చాహర్‌కు బంతిని ఇవ్వడం వంటి వ్యూహాత్మక లోపాలు ముంబై ఓటమికి కారణమయ్యాయని ఆయన విశ్లేషించారు.


# గుజరాత్ టైటాన్స్‌కు బిగ్ షాక్..

● టోర్నీ నుంచి టామ్ బాంటన్ ఔట్!



ఐపీఎల్ 2026 సీజన్ మధ్యలో గుజరాత్ టైటాన్స్ జట్టుకు బిగ్ షాక్ తగిలింది. ఆ జట్టులోని స్టార్ ప్లేయర్, జోస్ బట్లర్ దేశస్థుడైన ఇంగ్లాండ్ బ్యాటర్ టామ్ బాంటన్ గాయం కారణంగా ప్రస్తుత సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. వేలి గాయంతో బాధపడుతున్న టామ్ బాంటన్ టోర్నీలో మిగిలిన మ్యాచ్‌లకు అందుబాటులో ఉండడని ఐపీఎల్ అధికారికంగా శుక్రవారం ప్రకటించింది. కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుతో జరగనున్న కీలక మ్యాచ్‌కు ముందు ఈ వార్త శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని గుజరాత్ జట్టును కలవరపెడుతోంది.టామ్ బాంటన్ స్థానాన్ని భర్తీ చేసేందుకు గుజరాత్ టైటాన్స్ వేగంగా పావులు కదిపింది. దక్షిణాఫ్రికాకు చెందిన యువ వికెట్ కీపర్, బ్యాటర్ కానర్ ఎస్టర్‌హుజెన్‌ను బాంటన్ రీప్లేస్‌మెంట్‌గా జట్టులోకి తీసుకుంది. కేవలం రూ. 75 లక్షల బేస్ ధరతో ఎస్టర్‌హుజెన్ గుజరాత్ జట్టులో చేరాడు. 24 ఏళ్ల ఈ యువ ప్లేయర్ ఐపీఎల్‌లో అడుగుపెట్టడం ఇదే తొలిసారి. టామ్ బాంటన్ దూరం కావడంతో వచ్చిన లోటును ఈ యువ సంచలనం ఏ మేరకు భర్తీ చేస్తాడన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. దక్షిణాఫ్రికా క్రికెట్‌లో కానర్ ఎస్టర్‌హుజెన్ స్టార్‌గా పేరు తెచ్చుకున్నాడు. గత నెలలో న్యూజిలాండ్‌తో జరిగిన 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ ద్వారా కానర్ ఎస్టర్‌హుజెన్ అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేశాడు. ఆ సిరీస్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన ఎస్టర్‌హుజెన్.. రెండుసార్లు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డులను గెలుచుకోవడమే కాకుండా 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా కూడా నిలిచాడు. దక్షిణాఫ్రికా 1-2తో వెనుకబడిన స్థితి నుంచి సిరీస్‌ను 3-2తో గెలవడంలో అతను కీలక పాత్ర పోషించాడు.ఐపీఎల్ టోర్నమెంట్ అత్యంత కీలక దశకు చేరుకుంటున్న సమయంలో ఈ మార్పు చోటుచేసుకోవడం గమనార్హం. గుజరాత్ టైటాన్స్ తమ తదుపరి మ్యాచ్‌ను అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో ఆడనుంది. ఈ హోమ్ మ్యాచ్‌కు ముందే కొత్త ఆటగాడు జట్టుతో చేరనుండటం గిల్ సేనకు కొంత ఊరటనిచ్చే విషయమే. దక్షిణాఫ్రికాలో తన సత్తా చాటిన ఈ యువ హిట్టర్, భారత గడ్డపై ఐపీఎల్ అరంగేట్రంలో ఎలాంటి మ్యాజిక్ చేస్తాడో చూడాలి.

# కోహ్లీ ఒక్క లైక్‌తో సోషల్ మీడియాలో ట్రెండ్



ఒకే ఒక్క లైక్... సోషల్ మీడియానే షేక్ చేస్తోంది. ఇండియన్ స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ తాజాగా మోడల్ లిజ్‌లాజ్ పోస్ట్ లైక్ చేయడం హాట్ టాపిక్‌గా మారింది. దీనిపై నెటిజన్లు నెట్టింట మీమ్స్‌తో హల్చల్ చేస్తున్నారు. ఒక్కసారిగా సదరు మోడల్ పేరు నెట్టింట ట్రెండ్ అయిపోయింది. ఇన్‌ఫ్లుయెన్సర్ లిజ్‌లాజ్ పోటోలతో కూడిన పోస్టును కోహ్లీ లైక్ చేయడం వైరల్‌గా మారింది. ఆమెను ఫాలో కానప్పటికీ లైక్ కొట్టడం చర్చనీయాంశమైంది. జర్మనీకి చెందిన ఈమె 'గోల్డెన్ అవర్ షాట్స్' అంటూ తన ఫోటోలను షేర్ చేసింది. జనవరి 30న పెట్టిన ఈ పోస్టుకు కోహ్లీ లైక్ కొట్టినట్లు కనిపించింది. దీన్ని ఆయన అభిమానులు సోషల్ మీడియాలో తెగ షేర్ చేస్తున్నారు. అయితే, ఇది అనుకోకుండా జరిగిందా అల్గారిథమ్ వల్ల జరిగిందా అంటూ డిబేట్ మొదలెట్టారు. కొందరు ఫన్ ఎమోజీస్‌తో నింపేశారు. అసలు ఆమె ఎవరు అంటూ తెగ సెర్చ్ చేస్తున్నారు. లిజ్ లాజ్ జర్మనీకి చెందిన ఇన్‌ఫ్లుయెన్సర్. సగం సౌతాఫ్రికాకు చెందిన మూలాలు కూడా ఉన్నాయి. ఎంఎస్సీ సైకాలజీ కంప్లీట్ చేసింది. వ్లోగర్, సింగర్‌గా తన ఇన్ స్టా ఐడీని పెట్టుకున్నారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ... ట్రావెల్ వ్లాగ్స్, లైఫ్ స్టైల్ కంటెంట్, మ్యూజిక్ వీడియోలు షేర్ చేస్తుంటుంది.ఆర్సీబీకి ఫ్యాన్స్ అంటూ తాజాగా ఓ వీడియోను తన ఇన్ స్టా స్టోరీలో పెట్టుకుంది. సెలబ్రిటీ ఫోటోగ్రాఫర్ అద్వైత్ వైద్య ఆమెతో ఫోటో షూట్ చేయగా ... వాటిని ఇన్ స్టాలో షేర్ చేశారు. ఇప్పటివరకూ లిజ్‌లాజ్‌కు దాదాపు 4.27 లక్షల మంది ఫాలోవర్స్ ఉన్నారు. 274 పోస్టులు చేశారు. సాక్షాత్తూ భారత క్రికెట్ లెజెండ్ ఆమె పోస్టుకు లైక్ చేయడంతో ఒక్కసారిగా ఫేమస్ అయిపోయారు. లిజ్ లాజ్ జర్మనీకి చెందిన ఇన్‌ఫ్లుయెన్సర్. సగం సౌతాఫ్రికాకు చెందిన మూలాలు కూడా ఉన్నాయి. ఎంఎస్సీ సైకాలజీ కంప్లీట్ చేసింది. వ్లోగర్, సింగర్‌గా తన ఇన్ స్టా ఐడీని పెట్టుకున్నారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ... ట్రావెల్ వ్లాగ్స్, లైఫ్ స్టైల్ కంటెంట్, మ్యూజిక్ వీడియోలు షేర్ చేస్తుంటుంది. ఆర్సీబీకి ఫ్యాన్స్ అంటూ తాజాగా ఓ వీడియోను తన ఇన్ స్టా స్టోరీలో పెట్టుకుంది. సెలబ్రిటీ ఫోటోగ్రాఫర్ అద్వైత్ వైద్య ఆమెతో ఫోటో షూట్ చేయగా... వాటిని ఇన్ స్టాలో షేర్ చేశారు. ఇప్పటివరకూ లిజ్‌లాజ్‌కు దాదాపు 4.27 లక్షల మంది ఫాలోవర్స్ ఉన్నారు. 274 పోస్టులు చేశారు. సాక్షాత్తూ భారత క్రికెట్ లెజెండ్ ఆమె పోస్టుకు లైక్ చేయడంతో ఒక్కసారిగా ఫేమస్ అయిపోయారు.



# నా రికార్డును వైభవ్ సూర్యవంశీ బద్దలు కొడతాడు

## గుజరాత్ టైటాన్స్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్

టీమిండియా స్టార్ క్రికెటర్, గుజరాత్ టైటాన్స్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీపై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో అత్యంత కీలక విషయం క్లారిటీ అని వాషింగ్టన్ సుందర్ పేర్కొన్నారు. స్టేడియంలోకి వెళ్లే ముందే ప్రతి ఆటగాడికి తన బాధ్యత ఏంటో.. కెప్టెన్ తన నుంచి ఏం ఆశిస్తున్నాడో గిల్ చాలా స్పష్టంగా వివరిస్తాడని సుందర్ చెప్పుకొచ్చాడు. ఈ విధానం వల్ల ఆటగాళ్లపై ఒత్తిడి తగ్గి, ప్రశాంతంగా తమ సహజసిద్ధమైన ఆటను ఆడగలుగుతున్నారని పేర్కొన్నాడు.భారత క్రికెట్‌లో ప్రస్తుతం సెన్సేషన్‌గా మారిన బీహార్ యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ గురించి వాషింగ్టన్ సుందర్ గొప్పగా మాట్లాడాడు. టీ20 క్రికెట్‌లో భారత్ తరపున అరంగేట్రం చేసిన అత్యంత పిన్న వయస్కుడిగా తన పేరిట ఉన్న రికార్డును వైభవ్ సూర్యవంశీ బద్దలు కొట్టే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డాడు. వైభవ్ వయసు తక్కువైనా అతని ఆలోచనా విధానం, నైపుణ్యం చూస్తుంటే చాలా ఆశ్చర్యంగా ఉంటుందని, అతడు భవిష్యత్తులో టీమిండియాకు సుదీర్ఘ కాలం ఆడుతాడని వాషింగ్టన్ సుందర్ ఆశాభావం వ్యక్తం చేశాడు.



# చిరాగ్ పాశ్వాన్‌తో ఎలాంటి రిలేషన్ లేదు

**క్లారిటీ ఇచ్చిన నటి కంగనా రనౌత్**

కంగనా రనౌత్, చిరాగ్ పాశ్వాన్ ఆ ఇద్దరూ ఇప్పుడు ఫుల్ బిజీ అయ్యారు. పబ్లిక్ ఈవెంట్స్‌లో తరుచూ కనిపిస్తున్నారు. దీంతో కొందరు డౌట్స్ వ్యక్తం చేస్తున్నారు. ఆ ఎంపీలు ఇద్దరూ రొమాంటిక్ రిలేషన్‌లో ఉన్నారా అన్న అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఫిల్మ్ స్టార్ , ఎంపీ కంగనా రనౌత్ క్లారిటీ ఇచ్చారు. ఆ రూమర్స్‌కు ఆమె చెక్ పెట్టారు. చిరాగ్ పాశ్వాన్ కేవలం ఫ్రెండ్ మాత్రమే అని ఆమె చెప్పారు. తమ మధ్య రొమాన్స్ లేదని కంగనా పేర్కొన్నది. తమ మధ్య చాన్నాళ్ల పరియం ఉందని, పదేళ్ల క్రితం ఇద్దరం కలిసి సినిమా తీశామని, ఒకవేళ తమ మధ్య ప్రేమాయణం సాగి ఉంటే, మాకు పిల్లలు పుట్టేవారని కంగనా రనౌత్ పేర్కొన్నది. పాశ్వాన్‌తో తన రిలేషన్ చాన్నాళ్ల నుంచి అలాగే ఉందన్నారు. ఒకవేళ తనకు రొమాన్స్ కావాలనుకుంటే, అది జరిగేదని, కానీ అలాంటిది ఏమీ లేదని, అది కేవలం ఫ్రెండ్లీ పరిచయం మాత్రమే అని, అతను కూడా ఫిల్మ్ ఇండస్ట్రీ నుంచి వచ్చాడని, అందుకే తమ మధ్య పరిచయం కాస్త చనువుగా ఉంటుందని ఆమె అన్నారు. 2011లో రిలీజైన మిలే నా మిలే హమ్ చిత్రంలో కంగనా, చిరాగ్ పాశ్వాన్ కలిసి నటించారు. తన్వీర్ ఖాన్ ఆ చిత్రాన్ని డైరెక్ట్ చేశారు. ఆ తర్వాత ఇద్దరూ రాజకీయాల్లో రాణించారు. కానీ కంగనా అడపాదడపా చిత్రాల్లో నటిస్తోంది. చివరిసారి ఆమె ఎమర్జెన్సీ చిత్రంలో యాక్ట్ చేశారు.




## సంక్రాంతికి వస్తున్నాం..

# నాకెంతో ప్రత్యేకం

విక్టరీ వెంకటేష్ హీరోగా దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కించిన 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రం గతేడాది ప్రేక్షకుల ముందుకు వచ్చి బ్లాక్ బస్టర్‌గా నిలిచిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రికార్డులను సృష్టించడమే కాకుండా తాజాగా ప్రతిష్టాత్మక అవార్డును కూడా సొంతం చేసుకుంది. ముంబైలో జరిగిన ఇండియన్ నేషనల్ సినీ అకాడమీ అవార్డుల వేడుకలో అనిల్ రావిపూడి తెలుగు విభాగంలో 'ఉత్తమ దర్శకుడు' పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన కెరీర్‌లో 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా అత్యంత ప్రత్యేకమైనదని తెలిపాడు. కేవలం రూ.50 కోట్ల రూపాయల బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.300 కోట్ల రూపాయలకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించి, పెట్టిన పెట్టుబడికి ఆరు రెట్ల లాభాలను తెచ్చిపెట్టడం ఒక దర్శకుడిగా తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని ఆయన వెల్లడించారు. ఈ సినిమాకు కమర్షియల్ సక్సెస్‌తో పాటు విమర్శకుల ప్రశంసలు మరియు జాతీయ స్థాయి అవార్డు దక్కడం పట్ల అనిల్ రావిపూడి హర్షం వ్యక్తం చేశారు.

# టీవీ చుట్టూ అల్లిన పల్లెటూరి కథ

టీవీలు అప్పుడప్పుడే ఊళ్లలోకి ప్రవేశిస్తున్న 90వ దశకం నేపథ్యంలో తిమ్మరాజుపల్లి అనే పల్లెటూళ్లో జరిగే కథ ఇది. శివరాత్రి వచ్చిందంటే ఊరి వాళ్లంతా కలిసికట్టుగా చందాలేసుకుని పండగ ఘనంగా జరిపించడం.. ఆ సాయంత్రం అద్దెకి తెచ్చుకున్న టీవీలో కొత్త సినిమాలు చూసి ఆనందించడం పరిపాటి. అలాంటి ఊళ్లోకి తొలిసారి సొంతంగా ఓ టీవీ కొనుక్కుని తెచ్చుకుంటాడు రాజప్ప (ప్రదీప్ కొట్టె). ఎప్పుడైతే ఆ ఇంట్లోకి టీవీ వచ్చిందో.. అప్పటి నుంచి ఊరి వాళ్ల బుల్లితెర వినోదాలకు రాజప్ప ఇల్లు చిరునామాగా మారిపోతుంది. ఆ ఊళ్లో చిల్లర దొంగతనాలు చేస్తూ గడిపేసే సతీష్ (సాయితేజ్) కూడా టీవీ చూడటానికని వచ్చి.. రాజప్ప చెల్లి శారద (వేద జలంధర్)తో ప్రేమాయణం సాగిస్తుంటాడు. ఓసారి ఈ ప్రేమ విషయం రాజప్పకి తెలియడంతో పెద్ద గొడవ జరుగుతుంది. సతీష్‌ని తీవ్రంగా అవమానించడంతో.. 'ఏ టీవీని చూసైతే విర్రవీగుతున్నావో దాన్ని లేకుండా చేస్తాన'ని సవాల్ విసురుతాడు. సరిగ్గా అదే రాత్రి రాజప్ప ఇంట్లో టీవీ దొంగతనం జరగడంతో ఆ నింద సతీష్‌పై పడుతుంది. మరి ఆ తర్వాత ఏమైంది? నిజంగా ఆ టీవీని ఎవరెత్తుకెళ్లారు? తనపై నింద తప్పని నిరూపించుకునేందుకు సతీష్ ఏం చేశాడు? ఊరి




పెద్దలిచ్చిన రెండు వారాల గడువు లోపల ఆ టీవీని.. అసలు దొంగల్ని తను కనిపెట్టాడా? లేదా? ఈక్రమంలో తనకెదురైన సవాళ్లేంటి? అన్నది మిగిలిన కథ. ఇప్పుడు అరచేతిలోకి వినోదాలు వచ్చేశాక టీవీ ప్రాధాన్యం ఎవరికీ పెద్దగా తెలియట్లేదు కానీ.. 80–90ల తరానికి టీవీ అంటే ఓ ఎమోషన్. బుల్లితెరతో పెనవేసుకున్న అనుబంధాలు.. దాని చుట్టూ అల్లుకున్న జ్ఞాపకాలు బోలెడన్ని. ఈ 'తిమ్మరాజుపల్లి టీవీ'తో ఆ జ్ఞాపకాల్ని.. ఆ అనుబంధాల్ని మరోసారి గుర్తు చేసే ప్రయత్నం చేశాడు దర్శకుడు మునిరాజ్. మలయాళ సినిమాల్లోలా చాలా సింపుల్ లైన్‌పై నడిచే చిత్రమిది. ఈ కథ ప్రధానంగా ఓ టీవీ దొంగతనం చుట్టూ తిరుగుతుంటుంది. సింగిల్ లైన్ కథలతో ప్రేక్షకుల్ని రెండు గంటల పాటు థియేటర్లలో కూర్చోబెట్టడం అంత తేలికేం కాదు. కథలో బలమైన డ్రామా పండినప్పుడే అది సాధ్యం. ఈ విషయంలో 'తిమ్మరాజుపల్లి టీవీ' పాసైంది. దర్శకుడు ఈ కథకి ఎలాంటి కమర్షియల్ హంగులు జోడించకుండా చాలా నిజాయితీగా తెరపై ఆవిష్కరించే ప్రయత్నం చేశారు. ఆ ఊరివాళ్ల మనస్తత్వాల్ని.. అక్కడి సంస్కృతి, సంప్రదాయాల్ని పరిచయం చేస్తూ కథని ఆరంభించిన తీరు బాగుంటుంది. నాయకానాయికల ప్రేమకథ ఎప్పుడైతే రాజప్పకి తెలుస్తుందో.. అక్కడి నుంచి కథలో సంఘర్షణ మొదలవుతుంది. ఇక తన ఇంట్లో టీవీ దొంగతనానికి గురైనప్పటి నుంచి కథ మరింత రసవత్తరంగా మారుతుంది. ఈక్రమంలో వచ్చే విరామ సన్నివేశాలు ఫర్వాలేదనిపిస్తాయి. తెరపై కనిపించేదంతా కొత్త వాలళ్లైనా ప్రేక్షకులకు అదెక్కడా ఇబ్బందిగా అనిపించదు. నాయకా నాయికలతో పాటు తెరపై కనిపించే ప్రతి పాత్రా సహజమైన నటనతో గుర్తుండిపోతుంది. ఎల్లమ్మ పాత్రతో ఇచ్చిన ట్విస్ట్ ఆకట్టుకుంటుంది. దర్శకుడు తాను అనుకున్న కథని నిజాయితీగా చెప్పడంలో విజయం సాధించాడు. దీన్ని పూర్తిగా ఓ పల్లెటూరిలోనే చాలా సహజంగా తెరకెక్కించారు. కిరణ్ అబ్బవరం నిర్మాతగా తొలి ప్రయత్నంలో చాలా తక్కువ బడ్జెట్‌లో ఆహ్లాదభరితమైన సినిమా చూపించగలిగారు. పాటలన్నీ కథలో భాగంగా ఉన్నాయి. నేపథ్య సంగీతం సినిమాకి మంచి ఫీల్‌ని జోడించింది. విజువల్స్ ఆకర్షణగా నిలుస్తాయి.

# త్రివిక్రమ్‌తో ఎన్టీఆర్ మరో సినిమా



ఎన్టీఆర్ వరుసగా భారీ ప్రాజెక్టులతో తన ఫ్యాన్స్‌కు ఫుల్ ట్రీట్ ఇవ్వడానికి సిద్ధమవుతున్నాడు. ఇప్పటికే స్టార్ దర్శకుడు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'డ్రాగన్' అనే యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్న తారక్, తన తదుపరి చిత్రాన్ని మాటల మాంత్రికుడు శ్రీనివాస్‌తో చేయనున్న విషయం తెలిసిందే. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన అరవింద సమేత వీర రాఘవ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించడంతో, ఈ కొత్త ప్రాజెక్ట్‌పై అంచనాలు మరింతగా పెరిగాయి. తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రం ఆధ్యాత్మికత, కమర్షియల్ ఎలిమెంట్స్ మేళవింపుతో కూడిన విభిన్న కథాంశంతో తెరకెక్కనుంది. ముఖ్యంగా కుమారస్వామి నేపథ్యం ఉండబోతుందని, విజువల్ వండర్‌గా మలచడానికి త్రివిక్రమ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరో ఆసక్తికర అంశం టైటిల్. సోషల్ మీడియాలో వినిపిస్తున్న ప్రచారం ప్రకారం, ఈ చిత్రానికి 'గాడ్ ఆఫ్ వార్' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను పరిశీలిస్తున్నారట. టైటిల్‌ను బట్టి చూస్తే, ఈసారి ఎన్టీఆర్‌ను మరింత ఉగ్రరూపంలో, శక్తివంతమైన పాత్రలో చూపించే అవకాశం ఉందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇదిలా ఉంటే, ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఈ రెండు సినిమాలకు సంబంధించిన కీలక అప్‌డేట్స్ రావొచ్చని ఫిలింనగర్ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. ఒకే రోజు త్రివిక్రమ్ ప్రాజెక్ట్ అధికారిక ప్రకటనతో పాటు, ప్రశాంత్ నీల్ దర్శకత్వంలోని 'డ్రాగన్' నుంచి కూడా అప్డేట్ వచ్చే అవకాశం ఉందట. ఈ డబుల్ అనౌన్స్‌మెంట్స్ ఎన్టీఆర్ అభిమానులకు నిజమైన పండుగలా మారనుండడం ఖాయం. ఒకవైపు భారీ యాక్షన్ డ్రామా, మరోవైపు ఆధ్యాత్మిక బ్యాక్‌డ్రాప్‌లో విజువల్ గ్రాండియర్ ఇలా రెండు విభిన్న జానర్లలో సినిమాలు చేయడం ద్వారా తారక్ తన గ్లోబల్ ఇమేజ్‌ను మరింత బలోపేతం చేస్తున్నాడు. మొత్తంగా ఎన్టీఆర్ తన కెరీర్‌లో అత్యంత కీలక దశలో ఉన్నాడని చెప్పాలి. వరుసగా భారీ ప్రాజెక్టులు, స్టార్ డైరెక్టర్లతో కాంబినేషన్లు, విభిన్న కథలు అన్నీ కలిసి టాలీవుడ్‌లో మరో సెన్సేషన్ సృష్టించడానికి సిద్ధంగా ఉన్నాయి. ఇక ఈ సినిమాలు ప్రేక్షకులను ఎలా అలరిస్తాయో చూడాలి.

# అల్లు అర్జున్ రాకాలో షారూఖ్ ఖాన్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరియు మాస్ కమర్షియల్ డైరెక్టర్ అట్లీ కలయికలో తెరకెక్కనున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'రాకా' పై ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. అయితే ఈ అంచనాలను మరింత పెంచుతూ తాజాగా ఒక బిగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ సినిమాలో బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ ఒక పవర్‌ఫుల్ పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం. అట్లీ ఇప్పటికే షారుఖ్‌తో 'జవాన్' వంటి భారీ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. అదే చొరవతో 'రాకా'లో ఒక కీలకమైన అతిథి పాత్ర కోసం షారుఖ్‌ను అడిగారని, అందుకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సినీ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. అల్లు అర్జున్ స్టైలిష్ యాక్షన్, అట్లీ టేకింగ్, దానికి తోడు షారుఖ్ ఖాన్ చరిష్మా తోడైతే ఈ చిత్రం గ్లోబల్ లెవల్‌లో రికార్డులు సృష్టించడం ఖాయమని మేకర్స్ భావిస్తున్నారు. అయితే ఈ విషయంపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com